APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శుక్రవారం | 29 మే 2026 | సంపుటి : 17 | సంచిక : 258 | పేజీలు : 12 | వెల : 5/-



స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

# సవాల్ మీద ఉంటరా?

## కాంగ్రెస్ మంత్రి పొంగులేటికి బీఆర్ఎస్ ఉపనేత కేటీఆర్ ప్రశ్న



- డబ్బా ఇళ్లు కాదు..డబుల్ ఇళ్లు కట్టిన ఘనత మాది
- పొంగులేటి సవాల్‌పై కెటిఆర్ ప్రతిసవాల్

**హైదరాబాద్, నీలగిరివార్త :** సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగ కూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టు కునే దమ్ముందా? శపథం చేయ డం కాదు.. చేతనైతే చేసి చూపిం చాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు

మిగతా 2వ పేజీలో..



# చివరకు సిద్దరామయ్య సీఎం సీటు వదిలే!

- ఎట్టకేలకు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా
- గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ అందచేత
- అధిష్టానం ఆదేశాల మేరకు వైదొలుగుతున్నట్లు ప్రకటన
- జాతీయ రాజకీయాలకు వెళ్లే ఆలోచన లేదని వెల్లడి



**బెంగళూరు, నీలగిరివార్త :** కర్నాటకానికి తెరపడింది. గతకొంతకాలంగా ఊహాగానాలతో సాగిన రాజకీయాలు మలుపు తిరిగాయి. కర్నాటకలో సిద్ధరామయ్య జమానా ముగిసింది. ఎట్టకేలకు కర్ణాటకలో నాయకత్వమార్పు చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన లోక్‌భవన్‌కు వెళ్లారు. అయితే, ఆ సమయంలో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యదర్శికి సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ విషయాన్ని గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి సైతం ధ్రువీకరించారు. సీఎం రాజీనామా లేఖను తీసుకున్నామని, గవర్నర్ తిరిగొచ్చాక దీనిపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. గహ్లోత్ ఈ సాయంత్రం బెంగళూరు చేరుకోనున్నారు. అనంతరం మంత్రులు డీకే శివకుమార్, పరమేశ్వరతో కలిసి సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడారు. అధిష్ఠానం సూచనలతో సీఎం పదవికి రాజీనామా చేశా. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం.రాష్ట్ర ప్రయోజనాల కోసమే వైదొలిగా. నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశా. దాన్ని గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం ఉంది. అసెంబ్లీలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజార్టీ ఉంది. రాజ్యాంగబద్ధంగా కొత్త

మిగతా 2వ పేజీలో..

# దేశానికే ఫ్యూచర్ సిటీ!



- నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు
- భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగర నిర్మాణం
- మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబుల వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం

మిగతా 2వ పేజీలో..

# కాజీపేటకు కొత్త రైళ్ల కళ!

- త్వరలో ప్రారంభానికి కోచ్ ఫ్యాక్టరీ
- ఇంటర్‌సిటీ రైళ్ల తయారీకి సిద్ధం
- వెల్లడించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్



కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని చెప్పారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై అశ్వినీ వైష్ణవ్ సమీక్ష నిర్వహించారు.

2 లో..



## ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా

- ఎఫ్‌సిఐ ద్వారా ఎందుకు కొనరో చెప్పాలి
- బీజేపీ నేతలపై మంత్రి అడ్లూరి మండిపాటు

2 లో..


# ఎన్టీఆర్.. పేదల మనిషి, రైతుల నేస్తం

- ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలి
- యువతను రాజకీయాల్లో ప్రోత్సహించిన మహోన్నతుడు
- మహానాడు తీర్మానంలో చంద్రబాబు డిమాండ్



**అమరావతి, నీలగిరివార్త :** మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తెలుగుజాతి సెంటిమెంట్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని అడుగుతానని పేర్కొన్నారు. గురువారం రెండో రోజు మంగళగిరిలో జరుగుతున్న మహానాడు వేడుకలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, టీడీపీ సీనియర్ నేతలు, మంత్రులు నివాళులు అర్పించారు. 1,875 క్లస్టర్ల నుంచి మహానాడుకు టీడీపీ నేతలు, శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మహానాడులో ఆయనకు నివాళి అర్పించే తీర్మానంపై సీఎం ప్రసంగించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని మహానాడులో ప్రతిపాదించారు. దేశ అత్యున్నత పౌర పురస్కారంతో ఎన్టీఆర్‌ను సత్కరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఎన్టీఆర్ పాలన రైతులకు అండ, మహిళలకు భరోసా, కార్మికులకు అభయం.. యువతకు దిక్సూచి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1983లో రాజకీయాల్లో యువతకు ఎన్టీఆర్ అవకాశాలు కల్పించారని ప్రస్తావించారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని.. భవిష్యత్తులో సమర్థ నాయకత్వం ఉండేలా భవిష్యత్తు

మిగతా 2వ పేజీలో..



ఎకరం రూ.237 కోట్లు..

- రాయదుర్గంలో రియల్ సంచలనం

2 లో..




తెలంగాణకు చల్లని కబురు

- రెండురోజుల్లో రుతుపవనాల ఆగమనం

2 లో..

# తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్

- మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదు
- తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ సమర్థవంతమైన నేత
- ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు రాష్ట్ర ఆత్మగౌరవ ప్రతీక
- కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీఆరే!
- విగ్రహం ఏర్పాటులో విమర్శలకు తావులేదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ



**హైదరాబాద్, నీలగిరివార్త :** హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రివనం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఘనంగా ఆవిష్కరించారు. కాంగ్రెస్ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఏమిటని చాలా మంది విమర్శిస్తున్నారని.. ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసినా నేను భయపడను, వెనక్కి తగ్గను అని స్పష్టం చేశారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదని, అది అందరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. జాతీయ స్థాయిలో ఇందిరాగాంధీ పి.వి. నరసింహారావు వంటి నాయకులను అందిస్తే,తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ కూడా అదే స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేశారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో మాజీ సీఎం కేసీఆర్‌పై నేరుగా విమర్శనాస్త్రాలు సంధించారు. నాడు ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ గానీ, లేదా ఇతర నేతలు గానీ ఈ స్థాయికి వచ్చేవాళ్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీ రామారావు అని, ఆయన నీడన బతికి ఈరోజు ఆయన గురించే తక్కువ చేసి మాట్లాడటం సరికాదని

మిగతా 2వ పేజీలో..

# జూన్ 2ను ఆర్టీసీ విలీనం డేగా ప్రకటించాలి

- ఎంపిలను కలిసి విన్నవించిన జెఎసి నేతలు
- ఆర్టీసీ విలీనంపై స్పష్టత కోరుతూ 1న ఇందిరాపార్క్ వద్ద దీక్ష
- తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రకటన



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఆర్టీసీ ఎన్నికల కంటే ముందుగానే జూన్ 2న విలీనం అపాయింటెడ్ డేట్ ను ప్రభుత్వం ప్రకటించాలని టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారంముఖ్యమంత్రి రాజకీయ ప్రధాన సలహాదారులు, ఎంపీ వేం నరేందర్ రెడ్డికి, ఎంపీ రఘురామ్‌రెడ్డిని జేఏసీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్ రెడ్డి మాట్లాడుతూ రవాణా శాఖ మంత్రి ఇటీవల ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు జరిగిన తరువాతనే విలీనం ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను చెల్లించడానికి ప్రభుత్వం తగిన నిధులను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ ఎండీ మౌలానా, కోకన్వీనర్ కత్తుల యాదయ్య, కో కన్వీనర్లు సుద్దాల సురేష్, యాదగిరి, బాబు, బుద్ధ విశాల్, రవికిరణ్ పాల్గొన్నారు. ఇదిలావుంటే ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లుగా అపాయింటెడ్ డే ప్రకటించాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జూన్ 1వ తేదీన

మిగతా 2వ పేజీలో..



హర్మూజ్ ఎవరి సొత్తు కాదు

- చర్చలు విఫలమైతే వెనక్కి తగ్గబోం
- అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి
- ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు
- ప్రపంచ భద్రత కోసం ప్రయత్నిస్తున్నాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు

2 లో..



# కాజీపేటకు కొత్త రైళ్ల కళ!

- త్వరలో ప్రారంభానికి కోచ్ ఫ్యాక్టరీ
- ఇంటర్‌సిటీ రైళ్ల తయారీకి సిద్ధం
- వెల్లడించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని చెప్పారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై అశ్వినీ వైష్ణవ్ కీలక సమీక్ష నిర్వహించారు. రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారు చేస్తుందన్నారు. వీటిని దేశవ్యాప్తంగా స్వల్పదూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందుతాయి. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయి. వీటిలో సురక్షితమైన కోచ్ డిజైన్, ఆధునిక సౌకర్యాలు అమర్చుతాం. ఈ రైళ్లు గంటకు 130 కి.మీ వేగంతో ప్రయాణించేలా రూపొందిస్తాం. వీటిలో రీజనరేటివ్ బ్రేకింగ్ కూడా ఉంటుంది. రైలు బ్రేకులు వేసినప్పుడు అదివిద్యుత్ జనరేటర్‌గా మారి, పునరుత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే అధునాతన పరిజ్ఞానంతో తయారు చేస్తున్నాం అని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

# ఎకరం రూ.237 కోట్లు..

**రాయదుర్గంలో రియల్ సంచలనం**



**హైదరాబాద్, నీలగిరివార్త :** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరోసారి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీ పరిసరాల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ నిర్వహించిన ఈ-వేలంలో భూముల ధరలు కళ్ళు చెదిరే రీతిలో పలికాయి. సర్వే నంబర్ 83/1లోని పాన్ మక్తా ప్రాంతంలో 6 ఎకరాల 29 గుంటల భూమికి నిర్వహించిన వేలంలో, ఒక ఎకరం ఏకంగా రూ.237కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గతేడాది అక్టోబర్‌లో ఇదే ప్రాంతంలో ఎకరం రూ.177కోట్లు పలకగా, కేవలం కొద్ది నెలల వ్యవధిలోనే ఆ ధరను మించిపోయి రియల్ ఎస్టేట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ సమీపంలో ఉన్న ఈ భూమి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనది. ఐటీ కంపెనీలు, హై-రైజ్ టవర్లు, మెట్రో కనెక్టివిటీ ఉండటంతో దేశీయ , అంతర్జాతీయ డెవలపర్లు ఈ వేలంలో పోటాపోటీగా పాల్గొన్నారు. టీజీఐఐసీ నిర్ణయించిన కనీస ధర రూ.139 కోట్లు కాగా, వేలం ముగిసే సమయానికి అది దాదాపు రూ.237 కోట్లకు చేరుకుంది.

# వాహనాలను మాయం చేసే ముఠా అరెస్టు!

**హైదరాబాద్, నీలగిరివార్త :** హైవేలపై ప్రయాణించే లారీ డ్రైవర్లు, క్లీనర్లకు కునుకులేకుండా చేస్తున్న ఒక భారీ అంతర్రాష్ట్ర ముఠా ఆగడాలను ఆదిలాబాద్ జిల్లా పోలీసులు అడ్డుకున్నారు. పక్కా ప్లానింగ్‌తో అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో భారీవాణిజ్య వాహనాలను మాయం చేస్తున్న ఈ ముఠా నెట్‌వర్క్ హర్యానా నుంచి మహారాష్ట్ర వరకు విస్తరించి ఉంది. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌లో ముగ్గురు కీలక నిందితులు చిక్కారు. మావల బైపాస్ రోడ్డు వద్ద పోలీసులు సాధారణంగా వాహన తనిఖీలు చేస్తున్నారు. ఆ సమయంలో తెల్లటి టయోటా ఎటియోస్ కారు అనుమానాస్పదంగా కనిపించింది. పోలీసులను చూడగానే ఆ కారులో ఉన్న వారు పరారయ్యేందుకు ప్రయత్నించారు. అయితే అప్రమత్తమైన పోలీస్ బృందం వారిని వెంబడించి ముగ్గురును అదుపులోకితీసుకున్నారు. వారిని విచారిస్తే దేశవ్యాప్తంగా సాగుతున్న భారీ వాహనాల చోరీల వెనుక ఉన్న అసలు రహస్యాలు వెలుగులోకి వచ్చాయి. అరెస్టు అయిన నిందితులు అంతరాష్ట్ర నేరాల్లో ఆరితేరిన వారు. హర్యానాకు చెందిన సలీం వృత్తిరీత్యా ట్రక్ డ్రైవర్. హైవేలపై వాహనాల కదలికలపై ఇతనికి పూర్తి అవగాహన ఉంది. రెండో వ్యక్తి నఫీస్ ఖాన్. హర్యానాలోని మేవాత్ జిల్లాకు చెందిన ఇతను కూడా ట్రక్ డ్రైవరే. భారీ వాహనాలను సులువుగా నడపడంలో దిట్ట. ఇంతియాజ్ మూడోవాడు. రాజస్థాన్‌లోని భరత్‌పూర్ జిల్లాకు చెందిన మెకానిక్. వాహనాల లాక్ సిస్టమ్‌ను వైరింగ్‌ను నిమిషాల్లో ఛేదించడం ఇతని స్పెషాలిటీ. వీరితోపాటు మరో ఏడుగురు ఉన్నట్టు గుర్తించిన పోలీసులు వారిపై కేసులు పెట్టారు. మెకానిక్ సహాయంతో వాహనం తలుపు గ్లాస్ పగులగొట్టి స్టీరింగ్ లాంగ్ విరగ్గొడతారు. ఇగ్నిషన్ వైరింగ్‌ను కట్ చేసి డైరెక్ట్ కనెక్షన్ ద్వారా వాహనాన్ని స్టార్ట్ చేస్తారు. దొంగలించిన వాహనాన్ని వెంటనే మహారాష్ట్ర లేదా గుజరాత్ రాష్ట్రాలకు తరలిస్తారు. వాహనాన్ని కేవలం గంటల వ్యవధిలోనే విడిభాగాలుగా విడగొట్టేస్తారు. ఆ భాగాలను విడివిడిగా అమ్మేస్తారు. ఆనవాళ్లు దొరక్కుండా చేస్తారు. నిందితుల నుంచి ప్రస్తుతం టయోటా కారుతోపాటు మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ ధరలు పడిపోవడం, డాలర్ బలపడటం వంటి కారణాలతో భారత మార్కెట్‌లో పసిడి ధరలు దిగివచ్చాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు, కరెన్సీ మార్కెట్లు పుంజుకుంటున్నాయి. దీంతో బంగారం, వెండి ధరలు దిగి వచ్చాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,060గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.2230 మేర తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,43,050గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.2050 మేర తగ్గింది. రోవైపు వెండి ధరలు కూడా భారీ తగ్గుదల నమోదు చేశాయి. వెండి కిలోకు పదివేల రూపాయల మేర తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,85,000గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,75,000గా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.2,85,000గా, బెంగళూరులో రూ.2,75,000గా ఉంది.

# హర్మూజ్ జలసంధి ఎవరి సొత్తు కాదు

- చర్చలు విఫలమైతే వెనక్కి తగ్గబోం
- అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి
- ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు
- ప్రపంచ భద్రత కోసం ప్రయత్నిస్తున్నాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు



**మాస్కో, నీలగిరివార్త డెస్క్:** ఇరాన్‌తో శాంతిచర్చలు కొనసాగిస్తున్నామని చెబుతూనే మరోవైపు అమెరికా సైనిక చర్యలకు దిగుతోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో పలు ఇరాన్ డ్రోన్లను కూల్చివేసినట్లు అమెరికారక్షణశాఖ వెల్లడించింది. హర్మూజ్ ప్రాంతంలో తమ సైన్యానికి ముప్పు పెరుగుతోందని, అందుకే ముందస్తు చర్యగా ఈ దాడులు చేపట్టామని అధికారులు తెలిపారు. ఇక ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చర్చలు విఫలమైతే తాము వెనక్కి తగ్గబోమని, అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి దించి పని పూర్తిచేస్తామంటూ హెచ్చరించారు. అమెరికాలో మధ్యంతర ఎన్నికలు ఉన్నాయని ఇరాన్ భావిస్తోందని, కానీ తాను ఎన్నికలను పట్టించుకోనని ట్రంప్ వ్యాఖ్యానించారు. "ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు. అది కేవలం అమెరికా కోసమే కాదు. ప్రపంచ భద్రత కోసం చేస్తున్న పని అని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ నాయకత్వం అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని కోరుకుంటోందని, కానీ ఇప్పటివరకు సరైన పురోగతి కనిపించలేదన్నారు."ఇప్పటివరకు మేము సంతృప్తిగా లేం. కానీ చివరికి అవుతాం" అని ఆయన వ్యాఖ్యానించారు. హర్మూజ్ జలసంధిపై కూడా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాంతం అంతర్జాతీయ జలమార్గమని, దీనిని ఏ దేశం నియంత్రించలేదని అన్నారు. "హర్మూజ్ అందరికీ తెరిచి ఉంటుంది. మేము పర్యవేక్షిస్తాం కానీ దానిపై ఎవరికీ పూర్తి నియంత్రణ ఉండదు" అని తెలిపారు. ఇదే అంశం ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో భాగమని వెల్లడించారు. అంతేకాదు ఒమన్‌కు కూడా ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ చర్చల్లో ఒమన్ జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు.

# ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా

**బిజెపి నేతలపై మండిపడ్డ మంత్రి అడ్లూరి**

**జగిత్యాల, నీలగిరివార్త :** ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా యాత్ర చేస్తున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ఎఫ్‌సీఐ ద్వారా ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గురువారం జగిత్యాల జిల్లాలో మంత్రి అడ్లూరి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తాలు పేరుతో దోచుకుంటున్నామని బీజేపీ నాయకులు ఆరోపించడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే భద్రాద్రి రాముడి ఆలయం ముందు మాట్లాడాలని మంత్రి అడ్లూరి సవాల్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ నాయకత్వం సరిగా లేకే ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. సీఎం రేవంత్‌రెడ్డితో కలసి పనిచేద్దామని అన్నారని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి



రాష్ట్రానికి రావాల్సిన నిధులను తీసుకురావడంలో కేంద్ర మంత్రులు విఫలమయ్యారని విమర్శించారు. గోదావరి పుష్కరాలకు కేంద్రం నుంచి బీజేపీ ఎంపీలు నిధులను తీసుకురావాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్ చేశారు. ఇదిలావుంటే ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బక్రీద్ సందర్భంగా ధర్మపురిలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి పాల్గొన్నారు.

# సవాల్ మీద ఉంటరా?..

మొదటిపేజీ తరువాయి..

ఎన్ని? పడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? మీరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం' అని కేటీఆర్ పేర్కొన్నారు.



# చివరకు సిద్ధరామయ్య సీఎం సీటు వదిలే!

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం ఏర్పడుతుంది. ఇప్పటివరకు ప్రభుత్వ నిర్వహణలో నాకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. సీఎంగా నాకు అవకాశమిచ్చిన సోనియా, రాహుల్, ఖర్గేకు కృతజ్ఞతలు. 7 కోట్ల మంది కర్ణాటక ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. రాజ్యాంగమే మా ధర్మం. ప్రజలే మాకు దేవుళ్లు అని సిద్ధరామయ్య తెలిపారు. జాతీయ రాజకీయాల్లోకి రావాలని హైకమాండ్ అడిగింది. రాజ్యసభ సీటు ఆఫర్ చేసింది. కానీ, నేను సున్నితంగా తిరస్కరించా. జాతీయ స్థాయి రాజకీయాలపై నాకు ఆసక్తి లేదు. అయితే, రాజకీయాల నుంచి వైదొలిగే ప్రసక్తే లేదు. ప్రజలు నన్ను 5 ఏళ్ల కాలానికి ఎన్నుకున్నారు. ఇంకా రెండేళ్లు మిగిలి ఉన్నాయి. అప్పటివరకు ఎమ్మెల్యేగానే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, పదవీకాలాన్ని గుర్తుచేసుకుంటూ సిద్ధరామయ్య ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చా. మా కుటుంబంలో అంతకుముందు ఎవరూ రాజకీయాల్లో లేరు. 2006లో కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి హైకమాండ్ నన్ను ఆదరించింది. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు. అలాంటిది ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా రెండేసిసార్లు సేవలందించాను. మ్యానిఫెస్టోలో ఇచ్చిన 160 హామీల్లో 158 నెరవేర్చా. మొదటి ఏడాదిలోనే ఐదు గ్యారెంటీలు అమలు చేశాం. నాపై ప్రతిపక్షాలు వదంతులు ప్రచారం చేశాయి. కానీ, నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. పదవి కోసం, డబ్బు కోసం ఏనాడూ పాకులాడలేదని సిద్ధరామయ్య వివరించారు. ఈ క్రమంలో అధిష్టానంతో భేటీకి సిద్ధరామయ్య ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ కానున్నారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశానికి సంబంధించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. సిద్ధరామయ్య స్థానంలో రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయంగానే కనిపిస్తోంది. శనివారం జరిగే సీఎల్పీ సమావేశంలో కొత్త శాసనసభాపక్ష నేతను ఎన్నుకునే అవకాశం ఉంది. ప్రమాణస్వీకార కార్యక్రమంపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

# ఎన్టీఆర్.. పేదల మనిషి, రైతుల నేస్తం

మొదటిపేజీ తరువాయి..

కార్యాచరణ చేపడుతున్నామని అన్నారు. నిన్నటి మహానాడులో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను మనమే ప్రారంభిద్దామని తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పించాలని కేంద్రాన్ని మరోమారు కోరదామని అన్నారు. తెలుగు వెలుగుగా నిలిచిన స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనేది మన అందరి డిమాండ్ అని చెప్పారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోయారని ఉద్ఘాటించారు. సామాన్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు. తెలుగు ప్రజల ఐక్యత కోసం పనిచేసిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని ఉద్ఘాటించారు. భారత రాజకీయ చరిత్రలో ఆయన సేవలు విశిష్టం, అపూర్వమని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల మనోభావాలను గుర్తించి ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవంగా తీర్మానిస్తోందని తెలిపారు. ఇది మనందరి ఆకాంక్ష, ప్రతీ తెలుగువారి కోరిక అని చెప్పారు. దేశరాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికిన మహోన్నత నాయకుడికి భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు కోరారు. ఎన్టీఆర్ అంటే అన్నివర్గాలు ప్రేమించే నాయకుడని ప్రశంసించారు. సాధారణ ఉద్యోగిగా మొదలై, సినిమా స్టార్‌గా ఎదిగి, ప్రజల కోసం పార్టీ పెట్టి సీఎంగా ఎదగడం ఎన్టీఆర్‌కే సాధ్యమని కీర్తించారు. ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని ఎన్టీఆర్ ఎప్పుడూ వీడలేదని తెలిపారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అనేదే ఎన్టీఆర్ సిద్ధాంతమని పేర్కొన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ జయంతి తెలుగువారందరికీ పండుగ రోజు అని తెలిపారు. సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి సినీ జీవితంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఎదిగారని ప్రశంసించారు. ఎన్టీఆర్ మళ్లీ పుడితే తప్ప ఆయన క్రమశిక్షణ, ఆయన ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసమే జీవించారని తెలిపారు.

# దేశానికే ఫ్యూచర్ సిటీ!


మొదటిపేజీ తరువాయి..

ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్కిల్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ పనులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్‌సీడీఏ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ పనులపై మార్గనిర్దేశర చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆధునిక మౌలిక వసతులతో ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికంగా నిలవడం ఖాయమని మంత్రులు స్పష్టం చేశారు.

# తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్

మొదటిపేజీ తరువాయి..

హితవు పలికారు. ఎన్టీఆర్ పేరు చెప్పుకుని రాజకీయం చేస్తూ, ఆయన విగ్రహాల ఏర్పాటును వ్యతిరేకించడం లేదా తక్కువ చేయడం వారి నకిలీ ఆలోచనలకు నిదర్శనమని రేవంత్ ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాల విషయంలో ఎన్టీఆర్ దార్శనికతను రేవంత్ రెడ్డి ఆకాశానికెత్తారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించిన పక్కా ఇళ్ల పథకమే నేటి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పునాది అని ఆయన గర్వంగా ప్రకటించారు. పేదలకు గూడు కల్పించాలనేఎన్టీఆర్ సంకల్పాన్ని తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు వంటి నేతలను రాజకీయాలకు పరిచయం చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని, ఆ వారసత్వాన్ని తాము గౌరవిస్తామని తెలిపారు. కాంగ్రెస్ వేదికలపై ఎన్టీఆర్ నామాన్ని జపించడంపై వస్తున్న రాజకీయ విమర్శలను రేవంత్ రెడ్డి కొట్టిపారేశారు. రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ ఒక వ్యవస్థ అని, ఆయన విగ్రహం అమీర్‌పేట వంటి ప్రాంతంలో ఉండటం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎన్టీఆర్ వేసిన పునాదులను ఎవరూ విస్మరించలేరని, అలాంటిమహానుభావుడికి నివాళి అర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని



చెప్పారు. మైత్రివనం వద్ద జరిగిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం కేవలం ఒక విగ్రహావిష్కరణలా కాకుండా, రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యానికి వేదికగా మారింది. ఒకవైపు ఎన్టీఆర్ అభిమానులను ఆకట్టుకుంటూనే, మరోవైపు కేసీఆర్, బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. ఈ పరిణామం తెలుగుదేశం సానుభూతిపరులను కూడా కాంగ్రెస్ వైపు ఆలోచింపజేసేలా ఉందని భావిస్తున్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయటమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే రాజీవ్‌గాంధీ నిర్ణయాన్ని ఎన్టీఆర్ అమలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న నిరుపేదలకు టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను చేశాం. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

# జూన్ 2ను ఆర్టీసీ విలీనం డేగా ప్రకటించాలి

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద సామూహిక దీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అత్యవసర సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. యూనియన్ ఎన్నికలకు ముందుగా ఉద్యోగుల పక్రియ పూర్తి చేయాలని.. 2026 మే 1 నుంచి అపాయింటెడ్ డే ప్రకటించాలని టీజేఎంయూ నాయకులు డిమాండ్ చేశారు. అపాయింటెడ్ డే కంటే ముందుగా యూనియన్ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రకటించడంతో ఉద్యోగుల్లో అయోమయం నెలకొందని వారు అభిప్రాయపడ్డారు. జూన్ 1వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇందిరాపార్క్ వద్ద దీక్ష నిర్వహించనున్నట్లు టీజేఎంయూ వ్యవస్థాపక రాష్ట్రకార్యదర్శి హనుమంతు ముదిరాజ్ తెలిపారు. ప్రభుత్వంలో విలీనం కోరుకునే ఉద్యోగులంతా యూనియన్లకు అతీతంగా ఈ దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షకు తెలంగాణ ఆర్టీసీ కార్మిక సమాఖ్య కూడా మద్దతు ప్రకటించింది. యాజమాన్యం వద్ద పరిష్కారం కావాల్సిన 29 సమస్యలపై చర్చలు కొనసాగుతున్న సమయంలో ఎన్నికలకు వెళ్లడం వల్ల కార్మికులు నష్టపోతారని కార్మిక సమాఖ్య నాయకులు కె.రాజిరెడ్డి తెలిపారు. విలీనం అనంతరం యూనియన్లు కొనసాగితే ఎన్నికల అంశాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. విలీనానికి సంబంధించిన విధివిధానాలు రూపొందించే కమిటీలో ప్రతి యూనియన్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అపాయింటెడ్ డే ప్రకటించే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టంచేశారు.

# తెలంగాణకు చల్లని కబురు

**రెండురోజుల్లో రుతుపవనాల ఆగమనం**

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ ఓ చల్లని కబురు అందించింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతూ రెండు రోజుల్లో రాష్ట్రంలోకి ప్రవేశించనున్నాయని వెల్లడించింది. ఈ రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడటమే కాకుండా, రాగల మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రుతుపవనాలు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా విస్తరించడానికి ముందు రాబోయే రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని పేర్కొంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# 45 రోజులైనా ధాన్యం కొనరా?: ఎన్.రాంచందర్ రావు ఆగ్రహం

**ప్రభుత్వ నిర్లక్ష్యంతో కన్నీరు పెడుతున్న రైతాంగం**

**రైతు గోస-బీజేపీ భరోసా కార్యక్రమంలో మండిపడ్డ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు**

చింతపల్లి : దేవరకండ నీలగిరి వార్త

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే నేడు రైతులు కన్నీళ్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు తీవ్రంగా విమర్శించారు. 'రైతు గోస-బీజేపీ భరోసా' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన నల్గొండ జిల్లా చింతపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన వడ్ల కుప్పలను పరిశీలించి, అక్కడి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులు వడ్లు, మక్కలను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి 45 రోజులు గడుస్తున్నా, ఇంతవరకు కొనుగోళ్లు ప్రారంభించకపోవడం అత్యంత విచారకరమన్నారు. ప్రభుత్వం కావాలనే కొనుగోళ్లలో ఆలస్యం చేస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు.

## సీఎం ఉన్నది ఢిల్లీకి చక్కర్లు కొట్టడానికేనా?



రాష్ట్రంలో రైతాంగం ఇంతలా అల్లాడుతుంటే ముఖ్యమంత్రికి పట్టకపోవడంపై రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ముఖ్యమంత్రి పదవిలో ఉన్నది రాష్ట్ర రైతులను ఆదుకోవడానికా.. లేక ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టడానికేనా?" అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ప్రతి గింజనూ తక్షణమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ పోరాటాలను ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు కేతావత్ లాలు నాయక్, గంగిడి మనోహర్ రెడ్డి, కళ్యాణ్ నాయక్, మండల నాయకులు పాల్గొన్నారు

# నర్సింహాపురం గ్రామంలో. ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు.


**తరాలు మారిన తరగని అభిమానాన్ని చురగొన్న మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు**

**సినీ రాజకీయ,రంగంలో మకుటం లేని మహారాజు తెలుగు వారి ఖ్యాతిని దశ దిశల వ్యాప్తి చేసిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు**

**గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 28

మునగాల:మండలపరిధిలోని నర్సింహాపురం గ్రామంలో. శ్రీ కోదండరామస్వామికళ్యాణ మండపం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన.స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి.గజమాలలు. వేసి. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నివాళు లు అర్పించిన. గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.మాట్లాడుతూ, తరాలుమారిన తరగని అభిమానాన్ని చూరగొన్న. మహనీయుడు మహానుభావుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి. తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు. సినీ రాజకీయ రంగంలో మకుటం లేని మహారాజు.తెలుగువారి. ఖ్యాతిని దశ దిశలవ్యాపింపజేసి. ప్రత్యేక గుర్తింపుతెచ్చి,పార్టీ పెట్టినతొమ్మిది నెలల్లో అఖండ విజయంసాధించి. ముఖ్యమంత్రిగాఎన్నికై తొలిసారి ప్రాంతీయపార్టీ. దేశరాజకీయాల్లో,చక్రంతిప్పి నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా ఢిల్లీ రాజకీయాలనిశాసించిన. రాజకీయదురంధరుడు ,బడుగు బలహీనవర్గాలకురాజకీయాల్లో సముచిత స్థానం కల్పించి రాజకీయఉపాధికల్పించిన . మహానేత,ప్రతిపేదవాడికి, అండగా నిలిచి కూడు గూడు గుడ్డ,కల్పించిన,రాజనీతిజ్ఞుడు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళని,నమ్మి,ఎన్నో



నూతన సంస్కరణలకు ఆద్యుడు. తెలుగువారికి ఆరాధ్య దైవం. స్వర్గీయ నందమూరి తారక రామారావు అని,నేటితరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని కోరారు,ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షుడు బొమ్మ చిన్న వెంకన్న, టిడిపి గ్రామ శాఖఅధ్యక్షుడు కేశబోయిన నాగరాజు, బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు వీరబోయిన వినోద్, ఎన్టీఆర్ అభిమానులు వీరాస్వామి, శ్రీను,వెంకన్న, వీరబాబు,పుల్లయ్య,పిచ్చయ్య, నారయ్య, అంజయ్య, లింగయ్య, యాదగిరి, నరేష్, మురళి,లింగయ్య, రామస్వామి, పూర్ణయ్య,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# "బిజెపి పార్టీ సూర్యాపేట జిల్లా కమిటీకి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన"

**"రణబోతు శ్రీనివాసరెడ్డి, రెడ్డిపల్లి శృతి, లను మునగాల మండల బిజెపి పార్టీఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మైలారిశెట్టి నాగేశ్వరరావు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 28

మునగాల:భారతీయ జనతాపార్టీరాష్ట్రఅధ్యక్షులు ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాఅధ్యక్షురాలు శ్రీమతి చల్ల శ్రీలతరెడ్డి,జిల్లాకమిటీ లోకి నూతనంగా మునగాల మండలం నుండి రణబోతు శ్రీనివాస్ రెడ్డి, రెడ్డిపల్లి శృతి, జిల్లాకార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగింది, ఈసందర్భంగా మునగాల మండల భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మండలఅధ్యక్షులు మైలారిశెట్టి నాగేశ్వరరావు, సన్మానించడం జరిగింది, ఈకార్యక్రమంలో బిజెపి పార్టీరాష్ట్రనాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, రెడ్డిపల్లి సైదులు, గోవింద చారి, వీరబోయిన వినోద్, తంగేళ్ల రాజేష్, శ్రీను, లక్ష్మయ్య, దొంగరి సత్యం, సురేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# కొండభీమనపల్లి సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన

**సర్పంచ్ కున్ రెడ్డి శ్రీనివాస్**

**పాల్గొన్న మాజీ సర్పంచ్ మునికుంట్ల వెంకటరెడ్డి**

దేవరకొండ నీలగిరి వార్త

గ్రామీణ ప్రాంతాల నూతన రోడ్ల నిర్మాణం ద్వారా గ్రామ స్వరూపం మారుతుందని కొండ భీమన పల్లిమాజీ సర్పంచ్ మునికుంట్ల వెంకటరెడ్డి అన్నారు.దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలో సిసి రోడ్ల పనులకు శుక్రవారం సర్పంచ్ కొంర్రెడ్డి శ్రీను, మునికుంట్ల వెంకటరెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మౌలిక సదుపాయాల కల్పనలో రోడ్లు ఒక భాగమని గ్రామంలోని అన్ని లింక్ రోడ్లను ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంవిఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మునుకుంట్ల తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి దిశగా వెళుతుందని ప్రజల సహకారం ఉన్నప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తాయని తెలిపారు. ఆయన సైతం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కొంర్రెడ్డి శ్రీను, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ సెక్రెటరీ, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# వరి కోయ్యలకు నిప్పంటిస్తే కఠిన చర్యలు. ఎస్ఐ అజయ్ కుమార్.

నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :



వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల చుట్టూ ప్రక్కల రైతులకు నష్టం కలిగిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అజయ్ కుమార్ హెచ్చరించారు.రైతులు వరి కొయ్యలకు నిప్పు అంటించడం వల్ల మంటలు వేగంగా వ్యాపించి చుట్టుపక్కల ఉన్న రైతుల విద్యుత్ మోటర్లు, కరెంటు తీగలు, గడ్డి వాములు కాలిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. చుట్టు పక్కల రైతులకు నష్టం జరిగితే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వరి కోయ్యాలు కాల్చడం వల్ల భూసారం తగ్గుతుందని దాని వల్ల పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు.గ్రామాలలో ఉన్న రైతులు తెలియని రైతులకు వరి కోయ్యలకు నిప్పు పెట్టకుండా అవగాహన కల్పించాలని తెలియజేశారు. వరి కొయ్యలకు నిప్పంటించి రైతులు శిక్ష కు గురి కావద్దని ఎస్సై అజయ్ కుమార్ హెచ్చరించారు.

# కందాల కృష్ణ అందించిన వైద్య సేవలు మరువలేనివి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :

నడిగూడెం గ్రామంలో గత 30 సంవత్సరాలుగా గ్రామీణ వైద్యుడిగా కందాల కృష్ణ అందించిన వైద్య సేవలు మరువలేనివని గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన స్వర్గీయ కందాల కృష్ణ దశదినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ ఆయన అందించిన వైద్య సేవలు గ్రామస్తులు ఎప్పటికీ మర్చిపోరని, ఆయన మరణం గ్రామానికి తీరని లోటు అని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు,గ్రామస్తులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,కాసాని వెంకన్న, గులాం అహ్మద్,దున్న శ్రీకాంత్,గుండు మహేందర్ ప్రసాద్,కత్తి విజయ్,శ్రీరాముల శ్రీనివాస్,షేక్ మౌలానా,కాసాని శివకృష్ణ,ఏలుగూరి ఉపేందర్, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, భువనగిరి ఉపేందర్,షేక్ జలీల్,మేకల వీరబాబు,రఫీ, తంగెళ్ల లింగయ్య, గునుగుంట్ల వెంకటేశ్వర్లు, పల్లపు నాగేశ్వరరావు, మండలంలో పనిచేస్తున్న గ్రామీణ వైద్యులు,కోదాడ వైష్ణవి విద్యాసంస్థల ఉపాధ్యాయులు,కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



# మతసామరస్యం, పవిత్రతకు బక్రీద్ ప్రతీక

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో కలిసి బక్రీద్ వేడుకల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగం, ప్రేమ, దయ, సహనం అనే మహత్తర విలువలను గుర్తు చేసే ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, ఐక్యతను నింపాలని ఆకాంక్షించారు.భగవంతుడి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో ఆరోగ్యం, సంతోషం, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతోనే సంస్థ ప్రగతి సాధ్యం - జిఎం రాధాకృష్ణ..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

అన్ని విభాగాల సమన్వయంతోనే సింగరేణి సంస్థ ప్రగతి సాధ్యం అని పర్సనల్, అకౌంట్స్, సివిల్ విభాగాల అధికారులతో జరిగిన సమావేశంలో జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జీ.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోవడానికి అన్ని విభాగాలు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. విభాగాల వారీగా జరుగుతున్న పనులు, సాధించిన పురోగతి పై జీ.ఎం క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సింగరేణి ప్రగతిలో ప్రతి విభాగం కీలకమైనదని, అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి మందమర్రి ఏరియాను అగ్రగామిగా నిలపాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఏ.జి.ఏం ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, డీ.జీ.ఏం పర్సనల్ సి.హెచ్.అశోక్, డీజీ.ఏం ఐ.ఈ.డి కిరణ్ కుమార్, సివిల్ ఎస్.ఈ శ్రీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో తెలుగుదేశంపార్టీకి పూర్వవైభవం ఖాయం..

## ముగిసిన మహానాడు తెలుగుదేశంపార్టీకి నూతన ఉత్తేజం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 28**

మునగాల:నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ వ్యాప్తంగా రెండు రోజులుగా కోదాడ పట్టణంలో వర్చువల్ పద్ధతిలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు గురువారం ముగిసింది. మహానాడు ఇన్చార్జులు ముత్తినేని సైదేశ్వరరావు, ఓరుగంటి ప్రభాకర్, ల పర్యవేక్షణలో ఈమహాసభలు విజయవంతమయ్యాయి.

?మహానాడు ముగింపు సభలో ఉమ్మడి నల్గొండ జిల్లావ్యాప్తంగా ఉన్న తెదేపా ముఖ్యనాయకులు, నియోజకవర్గాల ఇన్చార్జులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా సభనుద్దేశించి ఇన్చార్జులు మాట్లాడుతూ, అధినేత చంద్రబాబు నాయుడు వర్చువల్ సందేశం క్యాడర్‌లో సరికొత్త ఉత్తేజాన్ని నింపిందని, రాబోయే ఎన్నికలే లక్ష్యంగా తామంతా కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.మహానాడు విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం, సరికొత్త జోష్ నెలకొందని అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ అంతా మునుపటి కంటే బలమైన సంకల్పంతో ఉందని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం రావడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో మువ్వా అరుణ్ కుమార్, చాగంటి వెంకటేశ్వరరావు,కోడె వాసు, భయ్యా నారాయణ, జనపనేని కృష్ణ,కొల్లు నరసయ్య, సాతులూరి గురవయ్య, బండ్లమూడి వెంకటేశ్వరరావు, గుండు నాగేశ్వరరావు, పిట్టల శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.





# త్యాగానికి, దైవభక్తికి ప్రతీక బక్రీద్....

## దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు......

## యువత మానవతా విలువలను అలవర్చుకోవాలి.... మౌలానా అబ్దుల్ ఖాద్రి సాహెబ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 28**

మునగాల:బక్రీద్ పండుగ త్యాగానికి, దైవభక్తికి ప్రతీక అని కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాదీర్ సాహెబ్ పేర్కొన్నారు. గురువారం కోదాడ సాలార్జంగ్ పేట లోని ఈద్గా లో బక్రీద్ పర్వ దినం సందర్భంగా సామూహిక ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మాట్లాడారు.ప్రవక్త ఇబ్రహీం అల్లాహ్ ఆజ్ఞకు లోబడి తన కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధపడిన సంఘటనను స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్‌ను జరుపుకుంటారని తెలిపారు. ఈ పండుగ ద్వారా సహనం, సేవాభావం, సోదరభావం పెంపొందుతాయని అన్నారు. బక్రీద్ సందర్భంగా ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించి దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థనలు చేస్తారని చెప్పారు. జంతు బలి ద్వారా త్యాగనిరతి, వినయం, దైవభక్తి ప్రతిబింబిస్తాయని తెలిపారు. బలి మాంసాన్ని పేదలు, అనాథలు, బంధుమిత్రులతో పంచుకోవడం ద్వారా సమానత్వ భావన పెరుగుతుందని పేర్కొన్నారు. యువత మానవతా విలువలను అలవర్చుకొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, ప్రేమాభిమానాలతో పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. ప్రార్థనల అనంతరం ఒకరి కోకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపు కన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 9 వ వార్డ్ కౌన్సిలర్ చీమ నరేష్ బాబు,





నాయకులు షేక్ నయీమ్, శమ్మీ,రహీం,ముస్తఫా,సాదిక్, తో పాటు అన్ని పార్టీలనాయకులు పాల్గొన్నారు.

# కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు.

## ఎన్టీఆర్ తెలుగుజాతికి గర్వకారణం.

## మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 28**

మునగాల:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని గురువారం కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సేవాసమితి సభ్యుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పాల్గొని మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు,తో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలుగుజాతికే గర్వకారణం ఎన్టీఆర్ అని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు, తెలుగు ప్రజలకు వారు చేసిన సేవలను కొనియాడారు. తనతోపాటు పాటు ఎంతోమందికి రాజకీయాల్లో అవకాశం కల్పించిన మహనీయుడు అని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఎన్టీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కాకతీయ సేవా సమితి అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వేమూరి సురేష్, కోశాధికారి పోటు రంగారావు, సేవా సమితి పెద్దలు మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ళ సీతారామయ్య, గంటా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మాధవరావు, గుళ్ళపల్లి సురేష్, కనగాల నాగేశ్వరరావు, బత్తినేని హనుమంతరావు, కొత్త రాంబాబు, కాకర్ల వెంకటేశ్వర్ రావు, జనపనేని కృష్ణ,తదితరులు పాల్గున్నారు.





# ఉద్యోగ భద్రత, కనీస వేతనాల కోసం కొనసాగుతున్న వీవోఏల సమ్మె..

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, మే 28:**

ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్‌లో పనిచేస్తున్న వీవోఏలు (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు) చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గట్టుప్పల్, చండూరు మండలాలకు చెందిన వీవోఏలు గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 23 ఏళ్లుగా సేవలందిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమకు తగిన గుర్తింపు, ప్రయోజనాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రూ.5 వేల జీతంతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు పొదుపుపై అవగాహన కల్పించడం, రుణాల మంజూరు, వసూళ్లు, రికార్డుల నిర్వహణతో పాటు గ్రామ సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.?అర్హులైన వీవోఏలకు కమ్యూనిటీ కోఆర్డినేటర్లుగా పదోన్నతులు కల్పించాలని, కనీస వేతనం రూ.20 వేలు చెల్లించాలని, రూ.20 లక్షల ప్రమాద బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.వీవోఏల సమ్మెకు బీఆర్ఎస్ కార్మిక విభాగం మాజీ జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకటరెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సమ్మె చేస్తున్న వారిలో అధ్యక్షులు పర్సనబోయిన యాదయ్య, కార్యదర్శి అహల్య, కోశాధికారి లలిత, కవిత,నిర్మల,నాగమణి, కల్పన ? అమృత, లక్ష్మి, శశికళ, అరుణ, కరుణ, పుష్పకుమారి, అరుణ,పద్మ,అనిత,జ్యోతి, అరుణ, విజయలక్ష్మి, రేణుక సులోచన వెంకటమ్మ, లింగయ్య తదితరులు ఉన్నారు.



# ఎర్రగడ్డ ఆసుపత్రికి బాల్కను తరలించాలి..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి, మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ జిల్లా చైర్మెన్ పైడిమల్ల నర్సింగ్, పట్టణ అధికార ప్రతినిధి సట్ల సంతోష్, సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల అధికారం అన్యాయానికి, అక్రమాలకు, అవినీతికి ప్రతిక అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘం టి.బి.జి.కే.ఎస్ నాయకులను అడ్డుపెట్టుకుని సింగరేణి కారుణ్య నియామకాల ద్వారా వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి సొంతం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్మిక సంఘం నాయకులు ప్రజల కోసం, కార్మికల కోసం పని చేయాలని, ఆరోపణలు చేయడం ప్రభుత్వాన్ని ప్రశ్నించడం వరకు ప్రజాస్వామ్యం అవుతుందని అన్నారు. నాయకులను, కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడటం దేశద్రోహం అన్నారు. ప్రజల సుఖసంతోషాలతో, సస్యశ్యామలంగా ఉన్న రాష్ట్రాన్ని విద్వాంసం చేసే విధంగా బాల్క వాక్యాలు ఉన్నాయని అన్నారు. కార్మికులను భయాందోళనకు గురి చేసే విధంగా, వేట కొడవలు, నాటు బాంబులు లేని ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరలేపే విధంగా కలిసి ఉన్న స్నేహపూరిత రాజకీయ నాయకుల మధ్య చిచ్చు పెట్టే వ్యాఖ్యలు మంచిది కాదని అన్నారు. యువతను తప్పు దోవ పట్టిస్తు మద్యానికి బానిసలుగా చేసి రాజకీయ స్వలాభం కోసం యువతను వాడుకొని వారి భవిష్యత్ ను నాశనం చేస్తున్నారు అని అది యువత గమనించాలి అని అన్నారు. జిఎం



కార్యాలయం, సింగరేణి భవన్ లను కాల్చండి, జాతి సంపద రైల్వే లైన్లను కోసి వేయండి అని విద్వేషపూరిత మాటలు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే అనుభవం ఉన్న జిల్లా అధ్యక్షుడు బాల్క మాట్లాడటం సిగ్గు చేటు అని అన్నారు. ప్రజల కోసం కార్మిక శాఖ మంత్రి వివేక్ చెన్నూరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అధికారం, మతిస్థిమితం కోల్పోయిన బాల్క ప్రభుత్వం పై చేస్తున్న ఆరోపణలు సిగ్గు చేటు అన్నారు. ఎర్రగడ్డ ఆసుపత్రికి బాల్కను తరలించి చికిత్స అందించాలని అన్నారు. ఈ సమావేశంలో నోముల, గడ్డం రజిని, సొత్కు ఉదయ్, నేరువట్ల శ్రీనివాస్, ఎండీ పాషా, వీరన్న, బండి శంకర్, బేర వేణు గోపాల్, వనం నర్సయ్య, దుర్గం ప్రభాకర్, కొలిపాక సదానందం, బత్తుల సరిత, రాధ, సమత, పోచంపల్లి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల కళాశాలలో అడ్మిషన్ లకు దరఖాస్తుల ఆహ్వానం

**నీలగిరి వార్త నారాయణఖేడ్ మే 28 :**

నారాయణఖేడ్ మండలం జుక్కల్ శివారులో గల గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీ సీ గ్రూపులో బ్యాక్ లాగ్ సీట్ల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వి.లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు అన్ని సర్టిఫికెట్లతో కళాశాలకు రావాలని కోరారు. మిగత వివరాలకు 9989899005 ,9948787987 నంబర్లకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.



# మల్కపేట గ్రామంలో గత 20 రోజులుగా చెత్త ట్రాక్టర్ రావడం లేకా ఇబ్బందిలో ప్రజలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## చెత్తను తొలగించకపోతే అనారోగ్యపాలు అవుతామన్న గ్రామస్తులు

## 1.2. వార్డ్ లలో విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు

## పట్టించుకోని అధికారులు

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్కాపేట గ్రామంలో గత 20 రోజులు గా మల్కపేట గ్రామంలో చెత్త ట్రాక్టర్ రావడం లేదు అయినా పట్టించు కునే వాళ్ళు లేరు ఇళ్లలో చెత్త వర్షాలకు కుళ్ళి చేడు వాసన రావడం తో ప్రజలు అనారోగ్యం పాలు అయివుతున్నారు మరియు అంధకారంలో మల్కపేట ఒకటో వార్డు రెండో వార్డు వార్డు ఇలాగే చాలా రోజుల నుంచి చెత్త బండి రావట్లేదు ఇంటి ముందు మరో పెంట తయారవుతుంది ఈ చెత్తను ఎక్కడ పోయాలి వీలైనంత తొందరగా మలకపేట ను స్వచ్ భారత్ చేస్తే ఉన్న ప్రజల ఆరోగ్యంగా ఉంటారు అని మల్కాపేట గ్రామస్తులు తెలిపారు



# ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా మెగా బ్లడ్ క్యాంపు, మెగా హెల్త్ క్యాంపు





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 103 వ పుట్టినరోజు సందర్భంగా గోకుల్ ప్లాట్స్ మధుర బాంకెట్ హాల్లో ఏర్పాటుచేసిన మెగా బ్లడ్ క్యాంప్ , హెల్త్ క్యాంప్ లను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ మెగా క్యాంపు కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఏమ్ ఎల్ ఏ అరెకపూడి గాంధి , మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహనరావు , బండి రమేష్ , రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ, మహా న్యూస్ సి.ఎం.డి మరెళ్ళ వంశి కృష్ణ , శేర్లింగంపల్లి జోన్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ , మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మాదాపూర్ ట్రాఫిక్ ఏ సి పి చంద్ర శేఖర్ రెడ్డి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ , హైదర్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు , ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్, గురుమూర్తి , గోనుగుంట్ల వెంకట్రావు , బండారు బాబు, కిలారు కోటి రాఘవులు, ఏం నాగార్జున , జి.అభినాష్, జి. స్వాములు, కె. వెంకటేష్, మన్నె రాధాకృష్ణ, కె.రాంబాబు, ఏం జనార్దన్, జే. శ్రీకాంత్, కె. రత్నం, కె. హరికృష్ణ, జి. అశోక్, కె హనుమంతరావు, పాల్గొన్నారు. యెన్ టి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, శ్రీ లీలా ప్రసాద్ గారి ఆధ్వర్యంలో 17 వ బ్లడ్ డొనేషన్, ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఆర్ ట్రస్ట్, మెడికవర్ హాస్పిటల్స్, హోలిస్టిక్ హాస్పిటల్స్, పాల్గొన్నాయి. సుమారు బ్లడ్ 411 యూనిట్స్ కలెక్ట్ చేయడం జరిగింది, దాదాపు 800 మంది వైద్య పరీక్షలు చేయించు కోవడం జరిగింది. అందరికి ఎన్ టి ఆర్ ట్రస్ట్ తరుపున సర్టిఫికెట్స్, ఎన్ టి ఆర్ 2026 క్యాలెండర్ మరియు కిట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి టిఫిన్స్, బోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, సహకరించిన ప్రతి ఒక్కరికి, ఎన్ టి ఆర్ ట్రస్ట్ కి వారి సిబ్బంది కి,బాంక్వెస్ట్ హాల్ అధిపతి గోనుగుంట్ల వెంకట్రావు కి వారి సిబ్బంది కి, మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది కి, యాజమాన్యానికి, హోలిస్టిక్ హాస్పిటల్ సిబ్బంది కి, యాజమాన్యానికి, వైద్యులకు, ముఖ్యంగా ఆర్గనైజర్స్ అందరి, బ్లడ్ డోనర్స్ కి పేరు పేరున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియ చేసిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్.

# ఘనంగా ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

ఎన్టీఆర్ 103 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ,మియాపూర్ యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్.తెలుగు జాతి గర్వకారణం, పద్మశ్రీ పురస్కార గ్రహీత, మహానటుడు, దూరదృష్టి కలిగిన మహానేత డాక్టర్ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలు మియాపూర్ పరిధిలోని జేపీ నగర్ , దీప్తి శ్రీనగర్ లలో ఘనంగానిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ , మియాపూర్ యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ , నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు తెలుగు ప్రజలకు ఆత్మగౌరవాన్ని తీసుకువచ్చిన మహానేతను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా ఓ మహా విప్లవం, తరతరాలకు స్ఫూర్తిగా నిలిచే మహనీయుడని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తి హక్కులు, వికేంద్రీకృత పాలన, పేదలకు గృహాల కల్పన, రూ.2 కిలో బియ్యం పథకం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే ఎన్టీఆర్ సిద్ధాంతం నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మన్నేపల్లి సాంబశివరావు, కావూరి ప్రసాద్,కట్ల శేఖర్ రెడ్డి,సునీల్ ,గిరి,అశోక్,బాలకృష్ణ,కృష్ణ గౌడ్,శ్రీనివాస్, నాని, గురువులు, రాధాకృష్ణ, చారి, రామ్, వెంకటేష్, ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొని ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించారు.



# ఘనంగా బి ఆర్ ఎస్ నేత మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు

## పాల్గొన్న బేరి రామచందర్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు పాపి రెడ్డి కాలని లో గల మల్టీ పర్పస్ పంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారబోయిన రవి యాదవ్ మునుముందు ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా భగవంతుని వేడుకొంటూ రవి యాదవ్ యువతరం రాజకీయంలోకి రావాలి మంచి పరిపాలన అందించాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ బహుజనులకు రాజ్యాధికార ఫలాలు అందాలని అన్నారు భేరి రామచంద్ర యాదవ్. యువతకు రాజకీయలో ముందుకు రాణించాలని నేటి సమాజంలో యువత మంచి ఆలోచన తోటి మంచి రాజకీయంతో పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, గోపి నగర్ బిసి నాయకులు నరసింహ గౌడ్ వెంకటేష్ మేస్త్రి, సందీప్ యాదవ్, రాజు గౌడ్, మేదరి మహేంద్ర సంఘం వెంకట్, గోపాల్ యాదవ్, రాజు యాదవ్, కిరణ్ ముదిరాజ్, శేరిలింగంపల్లి డివిజన్ లో ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు మహిళా సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని మార బోయిన రవికుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# కన్నుల పండువగా శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి కళ్యాణం - ఒగ్గు పూజారుల చేత వైభవంగా అమ్మవారి కళ్యాణం

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

మనసురాబాద్ డివిజన్ లోని హయత్ నగర్, వర్దనగర్ కాలనీలో గురువారం శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి కళ్యాణం ఒగ్గు పూజారుల చేత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. కళ్యాణం లో అమ్మవారికి ముత్యాల తలంబ్రాలను ఆలయ కమిటీ అధ్యక్షులు భీమ్ సింగ్ దంపతులు సమర్పించారు. శ్రీ నల్ల పోచమ్మ కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అర్చకుల ఆశీస్సులు పొందారు. కళ్యాణ మహోత్సవంలో మనసురాబాద్ మాజీ కార్పొరేటర్లు నరసింహారెడ్డి ,కొప్పుల విట్టల్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీరు రెడ్డి విచ్చేసి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ గౌరవ అధ్యక్షు లు శ్రీశైలం యాదవ్ అధ్యక్షులు భీమ్ సింగ్, ఉపాధ్యక్షులు నర్సింగ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జంగయ్య గౌడ్, కోశాధికారి నరసింహులు యాదవ్ కార్యవర్గ సభ్య లు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా సమాజ సేవకులు లీలా ప్రసాద్ జన్మదినోత్సవ వేడుకలు

**మియాపూర్ నీలగిరి వార్త .. బుధవారం**

ప్రసాద్ స్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ జన్మ దినోత్సవ వేడుకలు మియాపూర్ తరంగా బ్యాంకెట్ హాల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు వారి శ్రీమతి తులసి, వారి కుమార్తె కార్తీక , తల్లి ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మొవ్వ సత్యనారాయణ, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి రమాదేవి, మణికొండ కమ్మ సంఘం అధ్యక్షులు బ్రహ్మాజీ. పటాన్చెరువు, లింగంపల్లి కమ్మ సంఘం ప్రధాన కార్యదర్శి కొల్లి వెంకటేశ్వరరావు, బీరంగూడ కమ్మ సంఘం అధ్యక్షులు రమేష్, నిజాంపేట కమ్మ సంఘం అధ్యక్షులు రాము. నిజాంపేట్ కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ రవి కిరణ్, వశిష్ట కాలేజీ చైర్మన్ లింగమనేని ప్రమీల, హోలిస్టిక్ హాస్పిటల్ చైర్మన్ రామచంద్ర , ప్రసాద్స్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు వివిధ కాలనీల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి బీమ్ రాజ్

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

గురువారం హయత్ నగర్ మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి భీమరాజు ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహ విగ్రహాల వద్ద తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భీమ్రాజు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ బీసీ సమాజం మీద అహంకారంతో కాగితాలను విసిరేస్తూ బీసీల మీద చులకనగా మాట్లాడి అవమానపరిచిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.మంత్రి బీసీలకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేనట్లయితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నక్క రంజిత్ గౌడ్, అధ్యక్షులు హయత్ నగర్ గౌడ సంఘం పిట్టల జంగం ముదిరాజ్, ముది పీట్ల లక్ష్మణ్, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త నారాయణఖేడ్ మే 28 :**

మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలను నారాయణఖేడ్ లో ఆయన అభిమానులు ఘనంగా జరిపారు గురువారం నారాయణఖేడ్ పట్టణంలో ఎస్ , వి,ఎస్ ఏజెన్సీలో మాజీ ముఖ్యమంత్రి 103 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు . ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ తెదేపా పట్టణ అధ్యక్షులు అర్ధం విశ్వనాథ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఎన్టీఆర్ ఎంతో అభివృద్ధి చేశారన్నారు . ఈ కార్యక్రమంలో అర్ధం రమేష్ ,ఎస్. మోహన్ రెడ్డి, జే. దుర్గయ్య, మాజీ ఎంపీపీ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

గురువారం విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కె పి హెచ్ బి కాలని డివిజన్ వసంత్ నగర్ లో ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి ఆయనతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా రాజకీయ జీవితం ఎన్టీరామారావు తో ప్రారంభమైందని నేను మొట్టమొదట ఓటు హక్కు తెలుగుదేశం పార్టీ నుంచే వినియోగించుకున్నానని గుర్తు చేసుకున్నారు అలాగే ఎన్టీఆర్ విగ్రహాలను ఏర్పాటు చేయడమే కాకుండా ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఎయిర్ పోర్టుకు ఎన్టీఆర్ పేరు పెట్టాలని.. కేపిహెచ్బి డివిజన్లో మూడు ఎకరాల స్థలంలో ఎన్టీఆర్ పేరు మీద స్కూల్ నిర్మాణం చేపట్టామని దాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి బీసీ, ఎస్సీ వంటి కులాల వారి అభ్యున్నతికి తోడ్పడిన గొప్ప మహానుభావుడు గొప్ప నటుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచి యుగ పురుషుడిగా చరిత్రలో నిలిచిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ,డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి సీనియర్ నాయకులు శ్యామలరాజు, వసంత్ నగర్ వాసులు స్థానిక ప్రజలు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో నేడురెండవ ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా 2వ వారం ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని శుక్రవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి కె. ఆనందరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో తొలిసారిగా మే 22న కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఆయన పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం ఒక నియోజకవర్గ పరిధిలో స్థానిక శాసన సభ్యులు ఎంపిక చేసిన మండలాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పీజిఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు కొవ్వూరు నియోజకవర్గానికి సంబంధించిన 2వ "గ్రీవెన్స్ డే" కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 9.30 గంటలకు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆర్డీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించనున్నారని పేర్కొన్నారు. కొవ్వూరు నియోజకవర్గ పరిధిలోని కొవ్వూరు, తాళ్లపూడి, చాగల్లు మండలాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొంటారని తెలిపారు.




## ఘనంగా అన్నదేవరపేటలో ఎన్టీఆర్ జయంతి

**కొవ్వు రు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి తెలుగు వారి ఆత్మాభిమానానికి అన్న ఎన్టీఆర్ ఒక ఐకాన్ అని యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర కూచిపూడి గణపతి పేర్కొన్నారు. అన్నదేవరపేటలో టీడీపీ యువ నాయకులు తాళ్లపూడి మండల క్లస్టర్ -1 కూచిపూడి గణపతి కృష్ణ ఆధ్వర్యంలో అన్న ఎన్టీఆర్ జయంతి సందర్బంగా అయనకి ఘన నివాళులు అర్పించి కేకు కట్ చేసి, ఎన్టీఆర్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కూచిపూడి హనుమంతరావు, పల్లి ప్రకాష్, కూచిపూడి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు జాతి గర్వపడే నటుడు, నాయకుడు ఎన్టీఆర్







**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి తెలియ చేసేలా, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) తెలుగుదేశం పార్టీ ని స్థాపించారని, టీడీపీ అభిమానులు ఎప్పుడూ స్మరించుకోవాల్సిన మహానీయుడని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భం గా తాళ్లపూడి క్లస్టర్.1, క్లస్టర్.2 లలో మహానాడు కార్యక్రమాల సందర్భన్గా ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నియోజక వర్గ పార్టీ మార్గదర్శి అచ్చిబాబు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నియోజకవర్గ పరిశీలకులు పి.శివ ప్రసాద్ తో కలిసి మహానాడు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత అని, ఆయన ఆశయ సాధనకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. తాళ్లపూడి క్లస్టర్.1 ఇంచార్జి కూచిపూడి గణపతి, సీనియర్ నాయకులు కోటారు వెంకట్రావు, నామన పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. క్లస్టర్.2 కాకర్ల రామయ్య ఫంక్షన్ హాల్ నందు కాకర్ల సత్యేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంస్కృతి కార్యక్రమాలు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు మహిళలను అలరించాయి పెండ్యాల అచ్యుత రామయ్య (అచ్చిబాబు) పార్టీనాయకుల కార్యకర్తలు మధ్య కేకు కటింగ్ చేసి ఎన్టీఆర్ జయంతి వేడుక నిర్వహించారు. ఎమ్మెల్యేవెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చేసిన మహా నాయకుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని సినీరంగంలో పాత్రలకు ప్రాణం పోసారని సినీ పరిశ్రమలో అగ్ర నటుడుగా ఎదిగారని రాజకీయ రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చారని పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. కాకర్ల సత్యేంద్ర ఆధ్వర్యంలో వివిధ రకాల రుచికరమైన వంటకాలు వెజ్ నాన్ వెజ్ పలు రకాల స్వీట్లు తో భోజనాలు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలోసిద్దా దుర్గారావు సీనియర్ నాయకులు అన్నమరెడ్డి రమణ, సత్తిబాబు, చెన్నా సత్యనారాయణ సోమశేఖర్, తీగిరిపల్లి కనకరత్నం, కాకర్ల సత్యేంద్ర ప్రసాద్, కైగాల శ్రీను, కొర్లపాటి దత్తుడు, అనపర్తి ప్రసాద్, మద్దుకురి శంకర్, జగదీష్, కాకర్ల శ్రీను, మద్దిపట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు. బల్లిపాడు లో జరిగిన మహానాడు కార్యక్రమం లో చిన్నారుల నృత్యాలు చూసి ముగ్దులై ఎమ్మెల్యే బహుమతులు అంది చారు. యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర తాళ్లపూడి లో పని చేస్తున్న తాళ్లపూడి ప్రెస్ క్లబ్ సభ్యులను సత్కరించారు. పార్టీలో పని చేసి పరమపదించిన సీనియర్ల కు మౌనం పాటించి నివాళులు అర్పించారు.

## అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించిన జిల్లా యంత్రాంగం


### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చొరవతో వేగవంతమైన చర్యలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లాలో ఈ నెల 27వ తేదీ తెల్లవారుజామున కురిసిన అకాల వర్షాల కారణంగా రామారెడ్డి, దోమకొండ, సదాశివనగర్ , మాచారెడ్డి మండలాల పరిధిలోని కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పాక్షికంగా, పూర్తిగా తడిసిన ధాన్యం నిల్వలు నమోదయ్యాయి. సుమారు 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యం వర్ష ప్రభావానికి గురైన సందర్భంగా అధికారులు జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించి సంబంధిత శాఖల అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో తహసీల్దార్లు, సివిల్ సప్లైస్ అధికారులు, డి ఆర్ డి ఓ లు, డి సి ఓ లు, పిపిసి ఇన్‌చార్జీలు , ఫీల్డ్ స్థాయి సిబ్బంది వెంటనే కొనుగోలు కేంద్రాలకు చేరుకుని చర్యలు చేపట్టారు.ప్రభావితమైన 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సమీపంలోని పార్బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించి భద్రపరిచారు. ధాన్యం మరింత దెబ్బతినకుండా ఉండేందుకు రవాణా, అన్‌లోడింగ్ , నిరంతర పర్యవేక్షణ ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించారు .జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం స్పందించి తీసుకున్న చర్యలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.వాతావరణ హెచ్చరికలు మరిన్ని వర్షాల అవకాశాల దృష్ట్యా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదనిఇప్పటివరకు జిల్లాలో మొత్తం 3,82,760 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, దాని విలువ రూ. 914.41 కోట్లుగా నమోదైంది. ఇందులో 3,27,996 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి రూ. 783.57 కోట్ల చెల్లింపులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని మొత్తం చెల్లింపుల శాతం 86 శాతానికి చేరుకుందన్నారు.రైతుల ప్రయోజనాల పరిరక్షణకు, అలాగే అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు, రవాణా చెల్లింపుల ప్రక్రియలను సజావుగా కొనసాగించేందుకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు పర్యవేక్షిస్తున్నదని కలెక్టర్ తెలిపారు.

# కామారెడ్డిలో అంతరాష్ట్ర కిడ్నాప్ ముఠా కలకలం






### అక్రమ తుపాకీతో వ్యాపారవేత్త కిడ్నాప్‌కు స్కెచ్!

### ప్లాన్ భగ్నం చేసి అక్రమ ఆయుధంతో సహా ఆరుగురిని అరెస్ట్ చేసిన తాడ్వాయి పోలీసులు!

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తేదీ 27-05-2026 న తాడ్వాయి పోలీస్ స్టేషన్, కృష్ణాజీవాడి శివాలయం సమీపంలో కొంతమంది అనుమానితులు ఏదో నేరం చేయుటకు పన్నాగం వేస్తున్నారని విశ్వసనీయ సమాచారం రాగా వెంటనే తాడ్వాయి ఎస్ఐ తన సిబ్బందితో కలిసి కృష్ణాజీవాడి గ్రామ శివాలయం వద్దకు వెళ్ళగా పోలీసు వారిని చూసి పరిపోతున్న వారిని పోలీసువారు వారు వెంబడించి అదుపులోకి తీసుకోవడం జరిగింది.ఈ విషయములో కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపిఎస్ ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డీఎస్పీ యస్. శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, తాడ్వాయి ఎస్ఐ నరేష్, సదాశివనగర్ ఎస్ఐ మరియు వారి సిబ్బంది ఐటికోర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పీసీ యాదగిరి, సీసీఎస్ పీసీలు మైసయ్య, కిషన్ తదితరులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల ద్వారా జరిగే భారీ కుట్ర యొక్క పూర్తి సమాచారం మరియు అందులో ప్రమేయం ఉన్న వ్యక్తులు అందరినీ గుర్తించాలని ఆదేశాలు జారీచేయడం జరిగింది. కేసు వివరాల్లోకి వెళ్తే...కామారెడ్డి కి చెందిన భూస శ్రీనివాస్ అనే వ్యాపారవేత్తకు నిందితులైన నిట్టు నర్సింగరావు, వడ్డే స్వామి, పులి ప్రశాంత్ గౌడ్ మరియు సూరం స్వామిలతో గతం నుంచి పరిచయం కలదు. వీరి మధ్య గతంలో ఆర్థిక లావాదేవీలు జరిగినవి. భూస శ్రీనివాస్ వద్ద పెద్ద మొత్తంలో నగదు ఉందని భావించిన నిందితులు, పాత ఆర్థిక బాకీలు కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టవచ్చని దురుద్దేశముతో ఆయనను కిడ్నాప్ చేయాలని ముందస్తుగా పథకం రచించారు. కిడ్నాప్‌ను అమలు చేయడానికి ఒక ప్రాణాంతక ఆయుధం ఉంటే భూస శ్రీనివాస్ ని బయపెట్టి అతని వద్ద ఉన్న పెద్దమొత్తములోని నగదు తీసుకోవచ్చని నిందితులు భావించి మహారాష్ట్రలో అక్రమంగా తుపాకులు లభిస్తాయని వారికి పరిచయం ఉన్న అజయ్ మరియు వైభవ్ అనే వ్యక్తులను సంప్రదించగా, వారు నయ్‌గావ్‌కు చెందిన మారుతి గోకే అనే వ్యక్తి ద్వారా తుపాకీ కొనుగోలు చేయవచ్చని సూచించారు. దాంతో నిందితులు నర్సింగరావు మరియు ఒడ్డే స్వామి కలిసి తేదీ 12-05-2026న మహారాష్ట్రకు వెళ్లి అజయ్ హన్మంత రావ్ గోంగపాలే మరియు వైభవ్ ప్రకాశ్ బరాడేవర్ సహకారంతో మారుతి ఘోకేను కలుసుకొని రూ.30,000కు ఒప్పందం కుదుర్చుకున్నారు. అందులో భాగంగా అడ్వాన్స్‌గా రూ.27,000 నగదు చెల్లించినారు. ఈ నేపథ్యంలో తేదీ 27-05-2026న మారుతి ఘోకే అందజేసిన తుపాకీని వైభవ్ ప్రకాశ్ బరాడేవర్ మరియు అజయ్ హన్మంత రావ్ గోంగపాలే కలిసి తీసుకుని కృష్ణాజివాడ గ్రామ సమీపానికి చేరుకుని నిందితులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్న సమయంలో తాడ్వాయి పోలీసులు చాకచక్యముగా వ్యవహరించి ఈ కిడ్నాప్ కుట్రను భగ్నం చేయడం జరిగింది. విచారణలో నిందితులు త్వరగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ధనికుడైన బుసా శ్రీనివాస్‌ను కిడ్నాప్ చేసి అతని కుటుంబ సభ్యుల నుండి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేాలని కుట్ర పన్నినట్లు వెల్లడైంది. ఇందుకోసం మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ ప్రాంతానికి చెందిన వ్యక్తుల ద్వారా అక్రమ తుపాకీని కొనుగోలు చేసినట్లు విచారణలో బయటపడింది.నిందితుల వివరాలు: నిట్టు నర్సింగా రావు (ూ1),సూర స్వామి అలియాస్ వడ్డే స్వామి (ూ2), పులి ప్రశాంత్ గౌడ్ (ూ3), సురం స్వామి (ూ4), వైభవ్ ప్రకాశ్ బరాడేవర్ (ూ5), అజయ్ హన్మంత రావ్ గోంగపాలే (ూ6).నిందితుడు నిట్టు నర్సింగ రావు గతములో తాడ్వాయి పోలీస్ స్టేషన్ లోని హత్యా యత్నం కేసులో నేరస్తుదుగా ఉన్నాడు అని తెలిసినది. మిగిలివారివి కూడా పరిశీలిస్తున్నాము. నిందితులపై తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 77/2026 కింద సెక్షన్ 61(2) బీఎన్ఎస్ మరియు 3, 4, 25(1ూూ) ఆర్మ్స్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి ఈ కేసులోని ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరుగుతుంది. మరో నిందితుడు అయిన మారుతి ఘోకే , నాయగావ్, మహారాష్ట్ర పరారీలో ఉన్నాడు. అతన్ని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాల ద్వారా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారు. అంతరాష్ట్ర నేర ముఠాల పట్ల ప్రజలందరూ, ముఖ్యంగా వ్యాపారస్తులు అప్రమత్తంగా ఉండాలి. మీ పరిసరాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నా, లేదా అక్రమ ఆయుధాల సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100 కు గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించండి.

మీరిచ్చే ఒక చిన్న సమాచారం, ఒక పెద్ద నేరాన్ని అడ్డుకోవచ్చు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి. సురక్షిత సమాజ స్థాపనలో భాగస్వాములుకండి.

# పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణా మహా అభియాన్

**శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు,**

**ముగింపు ( సమారోప్) కు కేంద్ర మంత్రి బండి సంజయ్ రాక..**

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి ( సతీష్)

పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణా మహా అభియాన్( కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణుల శిక్షణ) తరగతులు ఈనెల 30, 31 న నిర్వహించనున్నారు. తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల వేదికగా రెండు రోజులపాటు శిక్షణ తరగతులను ఘనంగా నిర్వహించడానికి , నిర్వహణ నిమిత్తం వివిధ విభాగాలకు సంబంధించి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం రోజున శిక్షణ తరగతుల వేదిక ప్రాంగణం వద్ద బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య నేతలతో, శిక్షణా తరగతుల కు సంబంధించి వివిధ విభాగాల బాధ్యులతో సన్నాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ . భారతీయ జనతా పార్టీ సంస్థా గత నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి, పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు సిద్ధాంతపరమైన అవగాహన కల్పించేందుకు పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణా మహా అభియాన్(శిక్షణ కార్యక్రమం) దేశవ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన సమగ్ర మానవతావాదం , అంత్యోదయ (చిట్ట చివరి వ్యక్తికి సంక్షేమం ) సిద్ధాంతాలపై అవగాహన కల్పించడం, పార్టీ కార్యకర్తలకు బూత్ నిర్వహణ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సోషల్ మీడియా , సంస్థాగత బాధ్యతలపై శిక్షణ అందించడంతోపాటు కార్యకర్తల్లో క్రమశిక్షణ దేశభక్తి సేవా భావాన్ని పెంపొందించే దిశలో, పార్టీ విస్తరణ కోసం కరీంనగర్ జిల్లాలో ఈనెల 30,31 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, ముగింపు ( సమారోప్) కు కేంద్ర మంత్రి బండి సంజయ్ లు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని పార్టీ అపేక్షితులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రశిక్షణ కన్వీనర్ మాడ వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, సంచలన సమితి ప్రముఖ్ గుజ్జ శ్రీనివాస్, కార్యక్రమ ప్రముఖ్ కళ్ళెం వాసుదేవ రెడ్డి వ్యవస్థ ప్రముఖ్ ఇనకొండ నాగేశ్వర్ రెడ్డి, సహ ప్రముక్ చింతం శ్రీనివాస్ వివిధ విభాగాలకు సంబంధించిన ప్రముక్ లు,



ప్రబంధకులు బోంతల కళ్యాణ్ చంద్ర , సుగుర్తి జగదీశ్వర చారి, కనుమల్ల గణపతి, దండు కొమురయ్య, రంగు భాస్కరాచారి, పుష్పాల రఘు, అడిచేర్ల రాజు, బండ రమణ రెడ్డి , గుంజేటి శివకుమార్ , పైడిపల్లి శ్రీనివాస్ , రామిడి మహేందర్ రెడ్డి ,బుట్ల శ్రీనివాస్, మావురపు సంపత్, వేల్పుల ఓదెలు, గడ్డం అరుణ్ గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కన్నం సాయి, అలివేలు సమ్మిరెడ్డి , దాసరి రమణారెడ్డి, కనుగంటి మధుకర్ రెడ్డి దూలం కిరణ్ , గుర్రాల వెంకటరెడ్డి, బోనాల మోహన్ , తనకు సాయి, అన్నాజీ వినీత్ కుమార్ , ప్రఫుల్ , జి వినోద్ , కడార్ల విమల్ కుమార్ , జయంత్ , కాల్వ శ్రీనివాస్, వి. ప్రవీణ్, రాపాక ప్రవీణ్ , కొట్టాల శ్రీనివాస్, జక్కోజు అనిల్ కుమార్ , బూడిద అశోక్ , రమేష్, అందేశేఖర్, దుర్శెట్టి అజయ్, దురిశెట్టి రమేష్ , ఎర్రోజు లక్ష్మణ్ , సంఘ నరేష్, చల్లూరి శ్రీధర్ , బుర్ర శ్రీనివాస్ , జాడి రాజు , ప్రదీప్ రెడ్డి, రవీందర్ యాదవ్, ఆకుల అనిల్, జంగ సునీల్ రెడ్డి , పి .కృష్ణ కిషోర్, కొయ్యడ శ్రీనివాస్ , గొల్లపల్లి మల్లేశం, పబ్బ తిరుపతి, కసాడి సంపత్ , సుగుణాకర్, సంతోష్ లతోపాటు మహిళా విభాగానికి సంబంధించి గుర్రాల నిర్మలారెడ్డి, చొప్పరి జయ శ్రీ , ఆవుల కీర్తి, చింతం వరలక్ష్మి
తదితరులు పాల్గొన్నారు

## సిరిసిల్ల జిల్లాలో విషాదం.. పొలంలో వరి కొయ్యల మంటల్లో చిక్కుకుని రైతు మృతి!

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామంలో గురువారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పొలంలో పంట వ్యర్థాలను తగులబెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు ఓ వృద్ధ రైతు మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాళ్లపల్లి గ్రామానికి చెందిన రైతు నారాయణ (60) తన పొలంలో కోత కోసిన తర్వాత మిగిలిపోయిన వరి కొయ్యలకు (పంట వ్యర్థాలకు) నిప్పు పెట్టాడు. అయితే, ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం, తోడుగా గాలి బలంగా వీచడంతో మంటలు ఒక్కసారిగా పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. క్షణాల వ్యవధిలోనే పొలమంతా దట్టమైన పొగ, మంటలు అలుముకున్నాయి. ప్రమాదాన్ని గమనించి తప్పించుకునే లోపే నారాయణ ఆ దట్టమైన పొగ, మంటల మధ్య చిక్కుకుపోయాడు. పొగ కారణంగా ఊపిరాడకపోవడంతో పాటు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.పంట వ్యర్థాలను, వరి కొయ్యలను తగులబెట్టవద్దని వ్యవసాయ అధికారులు పదే పదే హెచ్చరిస్తున్నప్పటికీ, నిబంధనలను బేఖాతరు చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. పంట వ్యర్థాల దహనం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని, ఇలాంటి వేసవి కాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని, పొలాల్లో నిప్పు పెట్టే అలవాటును మానుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. నారాయణ మృతితో తాళ్లపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై సమగ్ర సర్వే చెయ్యాలి

**టి ఏ వైయస్ జిల్లా అధ్యక్షులుక్యాదాసి ప్రభాకర్**

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ జిల్లా లో ప్రభుత్వం ప్రారంభించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం లక్షలాది పేద ప్రజలకు ఒక ఆశాకిరణంగా నిలువాలని . పేదలకు గౌరవప్రదమైన జీవితం ఇవ్వాలనే ఉద్దేశంతో నిర్మించిన రాజకీయ ప్రయోజనకోసం మరుగున పడేయడం దురదృష్టకరం కోట్లది రూపాయల ప్రజాధనం నిర్మించిన ఇడ్లు నిరూపయోగంగా ఉండడం నిరుపేదలకు శాపంగా మారింది, నేడు అనేక ప్రాంతాల్లో ఖాళీగా ఉండటం చాలా బాధాకరం. కొన్ని చోట్ల పూర్తిగా నిర్మాణం పూర్తయి కూడా ప్రజలకు అందకుండా నిరుపయోగంగా ఉండిపోతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో సంరక్షణ లేక పాడైపోతున్నాయి. ఆసాంగిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయి,ఇది కేవలం ప్రభుత్వ ఆస్తి వృథా కావడం మాత్రమే కాదు పేదల ఆశలు, కన్నీళ్లు, జీవితాల నిర్లక్ష్యం కూడా.రోజు కూడా వేలాది నిరుపేద కుటుంబాలు అద్దె ఇళ్లలో కష్టాలు పడుతున్నాయి. వర్షం పడితే పైకప్పు కారే ఇళ్లు, విద్యుత్ లేని గుడిసెలు, భద్రత లేని నివాసాల్లో జీవిస్తున్నారు. అలాంటి అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఈ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలి.ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం “ప్రజల ప్రభుత్వం” ఐన నిజంగా ప్రజల పక్షాన నిలవాలంటే, ముందుగా పేదల గృహ సమస్యను పరిష్కరించాలి. గత ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను రాజకీయ కోణంలో చూడకుండా, ప్రజల అవసరాల కోణంలో చూడాలి. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం తరఫున ప్రభుత్వన్ని కోరుతున్నాము నిర్మాణం పూర్తయి ఖాళీగా ఉన్న ఇళ్లను అర్హులైన పేదలకు పారదర్శకంగా కేటాయించాలి.రాజకీయ సిఫార్సులు, అవినీతి లేకుండా నిజమైన పేదలకే ప్రాధాన్యత ఇవ్వాలి.దళితులు, బీసీలు, గిరిజనులు, వికలాంగులు, ఒంటరి మహిళలు వంటి బలహీన వర్గాలకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలి.పాడైపోతున్న ఇళ్లను వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి



తీసుకురావాలి.ఎదురుచూస్తున్న పేదలు మరోవైపు... ఈ పరిస్థితి సమాజానికి మంచిది కాదు.కాబట్టి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి, వెంటనే చర్యలు తీసుకోవాలని మేము విజ్ఞప్తి.చేస్తున్నాం,

## తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గ పార్లమెంట్ అడక్ కమిటీ సభ్యులు చింతలకోటి రామస్వామి గౌడ్ ఆధ్వర్యం లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వర్గీయులు స్వర్గీయ అన్న నందమూరి తారక రావు 103 వ జయంతి సందర్భంగా వేములవాడ నియోజకవర్గం వేములవాడ మండలం మున్సిపల్ 13వ వార్డు కోనాయిపల్లి లో నందమూరి తారక రామరావు 103వ జయంతి ఘనంగా జరపడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో కేక్ కటింగ్ పండ్ల పంపిని కార్యక్రమం గనంగా చెయ్యడం జరిగింది. ఇక్కడ తెలుగు దేశం కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొనడం జరిగింది. నందమూరి తారక రామారావు ఆంధ్రప్రదేశ్ మాజి ముఖ్యమంతి ప్రజలకు రైతులకు ఉచిత కరెంట్, రెండు రూపాయలకి కిలో బియ్యం, పింఛన్ 200 రూపాయలు, జనతా బట్టలు, మహిళా సంగాలు, రిక్షాలు, గురుకుల పాఠశాలలు, మహిళలకు సమాన హక్కులు, పటేలు పట్వారీ వ్యవస్థలు, మండలాలు తహశీల్దార్ వ్యవస్థలు చేయడం జరిగింది. మూడు అంచల గ్రామపంచాయతీ ఎంపీటీసీ జెడ్పీటీసీ చెయ్యడం జరిగింది. మద్యం దుకాణం లూ తీసేయడం జరిగింది. ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను చేసిన మహానీయులు అన్న నందమూరి తారక రామారావు ఇప్పటికి ఆయన అడుగు జాడలో ముందుకు సాగుతున్నారు. ఇట్టి కార్యక్రమశీ వేములవాడ నియోజకవర్గ పార్లమెంట్ అడక్ కమిటీ సభ్యులు చింతలకోటి రామస్వామి గౌడ్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమశీ లో తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది. వేములవాడ పట్టన మిర్యాల భాస్కర్, నర్సయ్య, మల్లారెడ్డి, నేదూరి మల్లేశం,తుమ్ రాజు,వడ్నాల సుధాకర్ కృష్ణ అంజయ్య గుమ్మడి మల్లేశం, మార్క రవి సంకుర్తి భూమయ్య, వరాల దేవయ్య తదితరులు పాల్గొన్నారు





# కొనుగోళ్ల ప్రక్రియ ముగిసే వరకూ ఇదే చొరవతో పని చేయాలి

నీలగిరి వార్త ప్రతినిధి

**జిల్లాలో వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు**

**తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని, ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో ముగిసే వరకూ అధికారులు ఇదే చొరవతో పని చేస్తూ రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధాన్యం సేకరణ, తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడం, అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం కొనుగోలు కేంద్రాల వద్ద నుండి అపరల్ పార్క్ కు హమాలీలను తరలించడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ గురువారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా చూడాలని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందకుండా అధికారులు అవగాహన కల్పించి, ధాన్యం కొనుగోలు చేస్తామనే భరోసా క్షేత్ర స్థాయిలో కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వారీగా ధాన్యం సేకరణ, అన్ లోడింగ్ పై ఆరా తీసి, ప్రక్రియ వేగవంతంగా సజావుగా పూర్తయ్యేవరకు అధికారులు ఇదే చొరవతో పని చేయాలని, రాబోయే వారం రోజుల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న హమాలీలను ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం అపరల్ పార్క్ కు తరలించాలని, తద్వారా వాహనాలు తొందరగా అన్ లోడింగ్ జరిగి అవసరమైన కేంద్రాలకు వాహనాలను



పంపడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసేలా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల కొరత లేకుండా సరైన పర్యవేక్షణ చేయాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా చూడాలని ఆదేశించారు. మిల్లర్లు వారికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని

## ఎస్.ఐ.ఆర్. గురించి అవగాహన కల్పించాలి బీజేపీ జిల్లా ఉపాధ్యాక్షుడు నకిరికంటి వీరభద్రం

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

నేలకొండపల్లి మండలం లో ఓటర్ల సవరణ కార్యక్రమం ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యాక్షుడు నకిరికంటి వీరభద్రం సూచించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం బూత్ లెవల్ ఏజెంట్స్ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...త్వరలో చేపట్టనున్న ఎస్ఐర్ కార్యక్రమంను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతీ కార్యకర్త క్షేత్ర స్థాయిలో ఈ కార్యక్రమం పై విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఓటర్ల సవరణ గురించి తెలియజేయాలని సూచించారు. ప్రతీ కార్యకర్త బాధ్యత గా తీసుకోవాలన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టే పథకాల గురించి ఇంటింటా వివరించాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండలప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, అధికార ప్రతినిధి సూరేపల్లి జ్ఞానరత్నం, బీజెవైయం మండలాధ్యక్షుడు తంగెళ్ల సతీష్, సురేష్, తేజవాత్ నాగరాజు, ఎలిగేటి గిరి, పిట్టల సూరిబాబు, దివాకర్, వెంకటేష్, మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఫోటో రైట్ అప్ 2: నే లకొండపల్లి భక్త రామదాసు సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం,

### తెల్లగొర్ల సౌమ్య, తెల్ల గొర్ల లింగస్వామి ,దేవి నాగమణి, దంపతుల కుమార్తె పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ వితరణ,

**నీలగిరి వార్త నేలకొండపల్లి మే 28.**

నేలకొండపల్లి మండలం లో స్థానిక ఎస్బిఐ దగ్గర తెల్ల గొర్ల లింగస్వామి దేవి నాగమణిదంపతుల ,చిన్న కుమార్తె తెల్లగోర్ల సౌమ్య, పుట్టినరోజు సందర్భంగా 500 మందికి ,మజ్జిగ పంపిణీ చేయడం జరిగినది, ఈ సందర్భంగా తెల్లగార్ల లింగస్వామి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయటం ఒక అదృష్టం ,పేదవారికి లేని వారికి మనకు ఉన్నదానిలో ఎంతో కొంత సేవా దృక్పథంతో దానం చేయడం, సేవ చేయటం మంచిది అని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య , మాజీ అధ్యక్షులు ఏటుకురి వెంకట ఏటుకురి వెంకటరామారావు, నాగేశ్వర రావు, ఉపాధ్యక్షుడు తెలగొర్లలింగస్వామి, కోడూరి వెంకటాచారి , మాజీ ఎంపిటిసి గుడిపాటి ముక్కంటి, మేకల వెంకయ్య,ఈసీ సభ్యులు పాల్గొన్నారు,



## విద్యుత్ షాక్ తో గొర్రె మృతి తృటిలో తప్పించుకున్న రైతు మరో నాలుగు గొర్రెలను కాపాడిన రైతు.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

నేలకొండపల్లి మండలం లో విద్యుత్ షాక్ తో ఓ గొర్రె మృతి మృతి చెందగా...రైతు నాలుగు గొర్రెలను కాపాడి..ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు...వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం గ్రామానికి చెందిన లింగనబోయిన హుస్సేన్ గొర్రెల మంద ను రోజు మాదిరిగానే గురువారం గ్రామ శివారులోకి మేతకు తీసుకెళ్లాడు. గత రెండు రోజుల క్రితం ఆకాల వర్షం. గాలి దుమారం కు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. కానీ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన ఆ తీగలను పైకి లాగకుండా అలానే వదిలివేశారు. మేతకు వెళ్లిన గొర్రెలు ప్రమాదవశాత్తు నేల వాలిన విద్యుత్ తీగ ను తగిలాయి. ఐదు గొర్రెలు ఒకేసారి ప్రమాదం కు గురైయ్యాయి. రెప్ప పాటు లో తీగనుతాకకుండా ప్రమాదం ను గ్రహించి రైతు అప్రమతమయ్యాడు. కర్ర సహాయంతో నాలుగు గొర్రెలను కొట్టి కాపాడాడు. ఒక గొర్రె అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో రైతు కు దాదాపు రూ.40 వేల వరకు నష్టం వాటిల్లింది. విద్యుత్ అధికార్ల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగింది. తృటిలో పెను ప్రమాదం తప్పింది. బాధిత రైతుకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.



## ఘనంగా 103 వ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

నేలకొండపల్లి మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 103 జయంతి ఘనంగా నిర్వహించారు పార్టీ జెండా ఆవిష్కరించి ఎన్టీరామారావు నివాళులర్పించి అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కినేని నాగేశ్వరరావు జెండా ఎగరేశారు కార్యక్రమంలో కార్యదర్శి మీసం శ్రీనివాసరావు ఉపసర్పంచ్ మద్దినేని మహేష్ పావులూరి వెంకటేశ్వరరావు చౌడం ప్రవీణు తలసరి రాధాకృష్ణ నూతకు ప్రసాదు సూర్పనేని రామకృష్ణ కొల్లి అన్నపూర్ణ సుగుణమ్మ సీతారాం బాబు కొర్లకుంట కిరణ్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



# అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించిన జిల్లా యంత్రాంగం

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చొరవతో వేగవంతమైన చర్యలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో ఈ నెల 27వ తేదీ తెల్లవారుజామున కురిసిన అకాల వర్షాల కారణంగా రామారెడ్డి, దోమకొండ, సదాశివనగర్ , మాచారెడ్డి మండలాల పరిధిలోని కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పాక్షికంగా, పూర్తిగా తడిసిన ధాన్యం నిల్వలు నమోదయ్యాయి. సుమారు 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యం వర్ష ప్రభావానికి గురైన సందర్భంగా అధికారులు జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించి సంబంధిత శాఖల అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో తహసీల్దార్లు, సివిల్ సప్లైస్ అధికారులు, డి ఆర్ డి ఓ లు, డి సి ఓ లు, పిపిసి ఇన్‌చార్జీలు , ఫీల్డ్ స్థాయి సిబ్బంది వెంటనే కొనుగోలు కేంద్రాలకు చేరుకుని చర్యలు చేపట్టారు.ప్రభావితమైన 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సమీపంలోని పార్బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించి భద్రపరిచారు. ధాన్యం మరింత దెబ్బతినకుండా ఉండేందుకు రవాణా, అన్‌లోడింగ్ , నిరంతర పర్యవేక్షణ ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించారు .జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం స్పందించి తీసుకున్న చర్యలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.వాతావరణ హెచ్చరికలు మరిన్ని వర్షాల అవకాశాల దృష్ట్యా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదనిఇప్పటివరకు జిల్లాలో మొత్తం 3,82,760 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, దాని విలువ రూ. 914.41 కోట్లుగా నమోదైంది. ఇందులో 3,27,996 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి రూ. 783.57 కోట్ల చెల్లింపులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని మొత్తం చెల్లింపుల శాతం 86 శాతానికి చేరుకుందన్నారు.

రైతుల ప్రయోజనాల పరిరక్షణకు, అలాగే అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు, రవాణా చెల్లింపుల ప్రక్రియలను సజావుగా కొనసాగించేందుకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు పర్యవేక్షిస్తున్నదని కలెక్టర్ తెలిపారు.



## గ్రామదీపికల శిబిరంలోకి దూసుకెళ్లిన బైక్ మద్యం మత్తులో అతి వేగంతో వెళ్లిన వైనం. ముగ్గురు గ్రామదీపికల కు తీవ్ర గాయాలు.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మే 28.**

నేలకొండపల్లి మండలం గ్రామ దీపికల శిభిరం లోకి బైక్ దూసుకెళ్లిన ఘటన లో ముగ్గురు గ్రామ దీపికలకు తీవ్ర గాయాలైయ్యాయి. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలో గ్రామదీపికలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ...నిరవదిక సమ్మె ను చేపట్టారు. గురువారం మద్యం మత్తులో ఓ వ్యక్తి బైక్ పై అతి వేగంగా నడుపుతూ ప్రమాదవశాత్తు శిభిరంలోకి దూసుకెళ్లింది. అప్పటి వరకు దీక్షలో కూర్చున్న గ్రామదీపికలు ఒక్కసారిగా శిభిరం నుంచి పరుగులు తీశారు. భయంతో వణికిపోయారు. శిభిరంలోకి బైక్ దూసుకరావటంతో గ్రామదీపికలు ఉమామహేశ్వరీ, చంద్రకళ. రమ లు తీవ్ర గాయాలైయ్యాయి. వీరిని సహాచర గ్రామదీపికలు వైద్యం కోసం స్థానిక ప్రభుత్వ హస్పిటల్ కు తీసుకెళ్లారు. ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ఖమ్మం తరలించారు. మద్యం మత్తులో బైక్ నడిపిన వ్యక్తి ని స్థానిక పోలీసులకు అప్పగించారు. కాగా శిభిరం లో ప్రమాదం జరిగి..ముగ్గురు కు తీవ్ర గాయాలైనప్పటకీ స్థానిక ఐకేపీ ఏపీయం, సీసీ లు ఎవరూ కూడ స్పందించకపోవటం, పరామర్శ 'చేయకపోవటంతో గ్రామదీపికలు భగ్గుమంటున్నారు. దీక్ష శిభిరం ను కార్యాలయం వద్ద వేయకుండా ఏపీయం అడ్డుకోవటం వలనే రహదారి పక్కన చేయటంతోఈ ప్రమాదం జరిగిందని...ఏపీఎం తీరు పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు "చేయనున్నట్లు గ్రామదీపికలు పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడ్డ గ్రామ దీపికలను వివిధ రాజకీయ పార్టీల నాయకులు పరామర్శించారు



# త్యాగానికి, ప్రేమకు ప్రతిరూపం బక్రీద్.





## రాష్ట్ర మంత్రి కొండా సురేఖ-మురళీధర్ రావు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బక్రీద్ పండుగను పురస్కరించుకొని వరంగల్ నగరంలోని పలు ఈద్గాలలో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి.

మైనార్టీల సంక్షేమానికి, అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తెలిపారు.నేడు బక్రీద్ పండుగను పురస్కరించుకుని వరంగల్ నగరంలోని ఎల్బి నగర్, ఈద్గాలలో నిర్వహించిన ప్రార్థనా కార్యక్రమాల్లో మంత్రి కొండా సురేఖ,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ-మురళి ని ఈద్ గా క మిటీ అధ్యక్షులు మొహమ్మద్ సాధిక్ అబ్దుల్లా శాలువాతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, బక్రీద్ అనేది త్యాగానికి ,విశ్వాసానికి అల్లాహ్ కి విధేయతకు ప్రతీక అని తెలిపారు.తమ కుటుంబ సభ్యులుగా భావించి తమరిని ఈద్గా ప్రార్థనా కార్యక్రమాలకు ఆహ్వానించిన, ఈద్గా కమిటి సభ్యులకు, ప్రజలకు కొండ సురేఖ మురళీధర్ రావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈద్ గా అధ్యక్షులు మొహమ్మద్ సాధిక్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్లా కమిటీ సభ్యుల షేక్ హుస్సేన్ ఖాదర్ వాజీద్ మత పెద్దలు మాజీ కార్పొరేటర్ ఫుర్ఖన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ ఆధ్వర్యంలో.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలు.





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రజలే దేవుళ్ళు. సమాజమే దేవాలయం నమ్మిన సిద్ధాంతంతో పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నటరత్న పద్మశ్రీ డాక్టర్ గౌరవ శ్రీ నందమూరి తారక రామారావు 103 జయంతి సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ మాట్లాడుతూ 1982 మార్చి 29 తెలంగాణ గడ్డపై హిమాయత్ నగర్ లో పురుడు పోసుకున్న తెలుగుదేశం పార్టీ 9 మాసాల్లోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన నాయకుడు అన్న ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన తొలినాళ్లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం 35 వేల కిలోమీటర్లు చైతన్య రథం పై ప్రజల వద్దకు వెళ్లారు అన్న ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 289 అసెంబ్లీ స్థానాల్లో 128 మంది గ్రాడ్యుయేట్లు 28 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు 20 మంది డాక్టర్లు 8 స్థానంలో ఇంజనీర్లు 47 స్థానాల్లో లాయర్లను ఎన్నికల బరిలో నిలబెట్టిన నాయకుడు అన్న ఎన్టీఆర్ కేవలం 1/- రూపాయి నెల జీతం తీసుకున్న గొప్ప ముఖ్యమంత్రి అన్న ఎన్టీఆర్ పేదవాడి కడుపునింపడానికి 2 రూపాయల కే కిలో బియ్యం చేనేత సంఘాల దగ్గర బట్టలు సేకరించి ఆప్కో ద్వారా పేద ప్రజలకు తక్కువ ధరకే అందించిన నాయకుడు వృద్ధాప్య. వితంతు. వికలాంగుల పెన్షన్లు అందించిన నాయకుడు అన్న ఎన్టీఆర్ బడికి వెళ్లే ఏ బిడ్డ ఆకలితో ఉండదని మధ్యాహ్న భోజనం పెట్టిన నాయకుడు అన్న ఎన్టీఆర్ 220 గురుకుల పాఠశాలలను ప్రారంభించి పేద విద్యార్థులకు గురుకుల విద్యను అందించిన పేదల పెన్నిధి అన్న ఎన్టీఆర్ స్థానిక ఎన్నికల్లో ఆ రోజుల్లోనే బీసీలకు20 శాతం రాజకీయాల్లో అవకాశం కల్పించిన నాయకుడు అన్న ఎన్టీఆర్ అంబేద్కర్ రిపబ్లిక్ పార్టీ ఎజెండా అంశాలను అమలు చేసి నేషనల్ ఫ్రంట్ చైర్మనగా 1991లో అంబేద్కర్ కి భారతరత్న కీలక పాత్ర పోషించిన నిజమైన అంబేద్కర్ ఈస్ట్ అన్న ఎన్టీఆర్ దళితులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం కోసం ఎస్సీలకు 14 శాతం నుండి 15% .ా.ు లకు 4.శాతం నుండి 5. శాతం రిజర్వేషన్ పెంచిన దళిత పక్షపాతి 1985లో మైనార్టీ కార్పొరేషన్ స్థాపించి మైనార్టీ వర్గాల ఆర్థిక స్వాలంబనకు బాటలు వేశారు మహిళా సోదరీమణులకు ఆస్తిలో సమానహక్కు మద్యపాన నిషేధం 50 రూపాయలకే రైతులకు వ్యవసాయ హార్స్ పవర్ విద్యుత్తు అందజేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రి అన్న ఎన్టీఆర్. రైతు ఆదాయం పెంచడానికి నిరుపేదలకు చౌకగా వంట నూనె అందించడానికి మలేషియా నుండి రాష్ట్రంలో తొలిసారి పామ్ ఆయిల్ మొక్కలు తెప్పించడం జరిగింది 1987 సెప్టెంబర్ 17 న పామాయిల్ సాగుకు శ్రీకరం చుట్టిన నాయకుడు అన్న ఎన్టీఆర్ అప్పుల ఊబి నుండి రైతన్నను కాపాడడానికి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడగానే దేశవ్యాప్తంగా 11 వేలకోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేయించిన నాయకుడు అన్న ఎన్టీఆర్ సాగునీటి అవసరాల కోసం నిర్మాణమైన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులో 36 మెగావాట్ల జలవిద్యుత్ కేంద్రాన్ని నిర్మించిన దార్శనికుడు అన్న ఎన్టీఆర్ మహబూబ్నగర్ జిల్లాలో ఒక లక్ష నాలుగు వేల ఎకరాలకు సాగునీరు అందించడానికి ఏర్పాటుచేసిన జూరాల ప్రాజెక్టుకు మొట్టమొదట గంప ఎత్తి పనులు ప్రారంభించిన రైతు బిడ్డ అన్న ఎన్టీఆర్ కల్వకుర్తి మహబూబ్నగర్ జిల్లాలో 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం కోసం1984లో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు శంకుస్థాపన చేసిన రైతు బాంధవుడు అన్న ఎన్టీఆర్ మహబూబ్నగర్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు తాగునీరు అందించడం కోసం నెట్టెంపాడు రూపకల్పన చేసిన రైతు బాంధవుడు అన్న ఎన్టీఆర్ వ్యవసాయ భూమి శిస్తును రద్దు చేసింది ఎన్టీఆర్ రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చి యాజమాన్య హక్కును కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ ముఖ్యమంత్రి కాగానే రైతు నడిపే ట్రాక్టర్ పై పన్నును తీసివేసిన నాయకుడు అన్న ఎన్టీఆర్ మహిళల కోసం 1983లో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించిన నాయకుడు అన్న ఎన్టీఆర్ పేదవాడికి పక్కా ఇల్లు ఉండాలని పక్క ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టిన నాయకుడు అన్న ఎన్టీఆర్ సంక్షేమానికి పెద్ద పీటవేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకుడు అన్న నందమూరి తారక రామారావు తెలంగాణలో పోలీస్ పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి తెలంగాణకు నిజమైన స్వతంత్రాన్ని ఇచ్చిన నాయకుడు అన్న నందమూరి తారక రామారావు భారతదేశం మొత్తంలో రాష్ట్రాలు అన్నగారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల బాటలో నడుస్తున్నాయంటే తెలుగువాడిగా నాకెంతో గర్వంగా ఉంది అన్నారు జోహార్ అన్న ఎన్టీఆర్ 103వ జయంతి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాంద్రాతి చిన్న రవి, శిర బోయిన రాజుగారు తౌటమ్ సంపత్ కుమార్, చుంచు మాధవ్, బజ్జూరి వీరేశం, కాంద్రాతి రాజు, పోలేపాక సాయికుమార్, ఎన్టీఆర్ మొగిలి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ను కలిసిన అంబేద్కర్ యూత్ కమిటీ.

## యువతకు అండగా ఉంటా.

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఖిల్లా వరంగల్ తూర్పు కోట అంబేద్కర్ విగ్రహ నిర్మాణ యూత్ కమిటీ సభ్యులు గురువారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి అంబేద్కర్ విగ్రహాన్ని బహుమతిగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ఏప్రిల్ 14 రోజు తూర్పు కోటలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేపట్టినందుకు యూత్ సభ్యులను అభినందించారు మీ ఆహ్వానానికి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అందుబాటులో లేకపోవడం వల్ల రాలేకపోయానని అయినా రంగ రంగా వైభవంగా యూత్ అంతా ఏం ఆశించకుండా ఎవరిని చందాలు అడగకుండా సొంతంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మీ యువత అభివృద్ధి కోసం అలాగే మీ కాలనీ అభివృద్ధి కోసం ఎలాంటి అవకాశం ఉన్న, అవసరం ఉన్న మమ్మల్ని కలవాలని తప్పకుండా యువత అభివృద్ధి కోసం అలాగే తూర్పుకోట ఆదర్శనగర్ అభివృద్ధి కోసం తప్పకుండా అందుబాటులో ఉండి సహకరిస్తామని కొండా మురళీధర్ రావు హామీ ఇచ్చారు. అలాగే భవిష్యత్తులో యూత్ అంతా ఐక్యంగా ఉండి ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని చేయాలని దానికి ఎల్లవేళలా మా సపోర్ట్ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, 37వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్,మాజీ ఏఎంసి డైరెక్టర్ సంగారబోయిన చందర్, మాజీ డివిజన్ అధ్యక్షుడు బోయిన దూడయ్య, నాయకులు బెడద వీరన్న, ఇట్నేని ప్రతాప్, మరియు అంబేద్కర్ విగ్రహ నిర్మాణ యూత్ అధ్యక్షులు జన్ను రాజు, గన్నారం రాజేష్, కలకోట్ల కరుణాకర్, బరిగల విక్రం, ఆరూరి కృష్ణ కాంత్, క్రాంతి, మిద్దపాక రాకేష్, గన్నారపు ప్రభాకర్, గన్నారపు అన్వేష్, గన్నారపు ప్రభుదాస్, గుండేటి మధు, కలకోట్ల అనిల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా

## -జగ్గయ్య గారి శేఖర్

## -ఆలయ కమిటీ ఉపాధ్యక్షులుగా జగ్గయ్యగారి శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నిక

**గజ్వేల్, 28 మే నీలగిరి వార్త:**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ ఉపాధ్యక్షులుగా నాచారం దేవస్థానం డైరెక్టర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ జోన్ చైర్మన్ జగ్గయ్యగారి శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, అయ్యప్ప స్వామి ఆలయం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, ప్రతి ఒక్కరూ దైవభక్తి సేవా గుణం కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన జగ్గయ్య గారి శేఖర్ ను ఆలయ కమిటీ సభ్యులు ఆర్యవైశ్య నాయకులు శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు ఎన్సీసి రాజమౌళి, గాడిపల్లి భాస్కర్, మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, ఎలక్షన్ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# బక్రీద్ పర్వదినం సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

## ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ కు షబ్బీర్ అలీ మద్దతు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పవిత్రమైన బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి పట్టణంలోని కోర్టు ఆవరణలో గల ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. అనంతరం అక్కడికి విచ్చేసిన ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రసంగించారు.

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ..

ఈద్-ఉల్-అజ్హా పండుగ విశ్వాసం, త్యాగం, కరుణ, మానవత్వం వంటి గొప్ప విలువలను సమాజానికి గుర్తు చేస్తుందని అన్నారు.

ప్రతి ఇంటిలో శాంతి, సంతోషం, ఐశ్వర్యం, సౌభ్రాతృత్వం నిండాలని ఆకాంక్షించారు. సమాజ సేవ, ఐక్యత, సోదరభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ మరింత బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు

కుల గణనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అన్నారు. బీజేపీ రాజ్యాంగ విరుద్ధమైన చర్యలపై ధ్వజం ఎత్తారు.

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలనే ప్రతిపాదనకు మద్దతు తెలిపారు.

కుల గణన మరియు ఎస్.ఐ.ఆర్ పై దేశంలో జరుగుతున్న ప్రస్తుత పరిణామాలు, కుల గణన ప్రాధాన్యతపై వివరంగా మాట్లాడాతూ..రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన (సెన్సస్) ప్రక్రియలో ప్రతి ఒక్కరూ ఎట్టి పరిస్థితుల్లోనూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలో అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కుల గణన అత్యంత కీలకం. దీనిపై స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి" అని ఆయన ఆదేశించారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం తమకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లను అక్రమంగా తొలగిస్తూ దేశ మనుగడకే ప్రమాదం తెచ్చేలా, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

రాష్ట్రాలపై ఒత్తిడి,బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాలలో ఎలక్షన్ కమిషన్‌పై ఒత్తిడి తెచ్చి, ఎస్ ఐ ఆర్ పేరుతో లక్షలాది ప్రతిపక్ష ఓట్లను ఓటర్ల జాబితా నుండి తొలగిస్తున్నారని మండిపడ్డారు.

ఇందుకు బెంగాల్, అస్సాం, బీహార్ రాష్ట్రాలే ఉదాహరణలు,

పశ్చిమ బెంగాల్‌లో అధికారం దక్కించుకోవడం కోసం ఏకంగా 95 లక్షల ఓట్లను తొలగించారని, అలాగే బీహార్ రాష్ట్రంలోనూ ఇదే తరహాలో ఓట్లను తొలగించి అక్రమంగా ఎన్నికల్లో గెలిచారని ధ్వజమెత్తారు.

ఇలాంటి రాజ్యాంగ విరుద్ధ చర్యలకు అవకాశం ఇవ్వకుండా ఉండేందుకు, ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండి, తమ వివరాలను అందిస్తూ ఓటు హక్కును తప్పకుండా నమోదు చేసుకోవాలని మరియు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

గంగా-జమునా తహజీబ్ వర్ధిల్లాలి -- గోవుకు మద్దతు

భారతదేశం ఎంతో కాలంగా 'గంగా-జమునాతహజీబ్'

భిన్నత్వంలో ఏకత్వం అనే సాంప్రదాయంతో వర్ధిల్లుతోందని,

అయితే మతతత్వ బీజేపీ పార్టీ ప్రజల మధ్య విద్వేషాలు రేపి, సమాజాన్ని విడదీసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని విమర్శించారు.









అలాగే, ఆవును దేశ జాతీయ జంతువుగా ప్రకటించాలని దేశ ముస్లిం మత పెద్దలు కోరగా, మహమ్మద్ అలీ షబ్బీర్ దానికి సంపూర్ణ సమర్థన తెలుపుతూ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ లౌకికత్వానికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేస్తూ, భారతీయులందరూ ఒకటే. కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా దేశాభివృద్ధికి పాటుపడాలి" అని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, మత పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# జూన్ 3న గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ(జీహెచ్ జే ఎంఏసీ హెచ్ సీ) సర్వసభ్య సమావేశం జూన్ 3వ తేదీ ఉదయం 10 గంటలకు చిక్కడపల్లిలోని త్యాగరాయగానసభ లో జరుగుతుందని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చేందుకు ఇటీవల ప్రక్రియను ప్రారంభించిన సందర్భంలో జరుగుతున్న ఈ సర్వసభ్య సమావేశం అత్యంత కీలకమైనదని, సొసైటీ సభ్యులందరు ఈ సమావేశానికితప్పనిసరిగా హాజరుకావాలని వారు ఒక ప్రకటనలో కోరారు.జీహెచ్ఎంసీ పరిధిలో పని చేస్తున్న దాదాపు 1350 మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉన్నారని,వీరిలో అత్యధిక శాతం జర్నలిస్టులు ఇరవై నుంచి 30 ఏళ్ళ సీనియారిటీ కలిగి ఉన్నారని పేర్కొన్నారు. 2008 నుంచి ఎంతోమంది సీనియర్ జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉండి ఇళ్ళస్థలాల కోసం ఎదురు చూస్తున్నారని, కొంతమంది సీనియర్ పాత్రికేయులు ఇళ్ళస్థలాలు పొందకుండానే చనిపోయారని వారు తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం వచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జూన్ 3న జరిగే సొసైటీ సర్వసభ్య సమావేశంలో ఇళ్ళస్థలాల సమస్య పై చర్చించి ఇళ్ళస్థలాల సాధనకు కార్యాచరణను రూపొందిస్తామని, ఇందుకోసం సీనియర్ సభ్యులతో కమిటీ వేస్తామని వారు పేర్కొన్నారు.

# ఇస్లాంనగర్ నాంపల్లి లో ఘనంగా బక్రీద్ ప్రార్థనలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## ముఖ్య అతిథిగా కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డు ఇస్లాం నగర్‌లో బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఇస్లాంనగర్‌లో నిర్వహించిన ప్రత్యేక బక్రీద్ ప్రార్థనల్లో ఐదవ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి పండుగ వేడుకల్లో పాలుపంచుకున్న వారు అక్కడికి విచ్చేసిన భక్తులందరికీ హృదయపూర్వక బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ. బక్రీద్ పండుగ అనేది త్యాగానికి, నిష్కల్మషమైన ప్రేమకు, దైవ విశ్వాసానికి గొప్ప ప్రతీక అని కొనియాడారు. ఈ పవిత్రమైన పండుగ సమాజంలో ప్రతి ఒక్కరిలో దయాగుణాన్ని, ఒకరికొకరు సహాయం చేసుకునే తత్వాన్ని మరియు సోదరభావాన్ని మరింతగా పెంపొందిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ అల్లాహ్ యొక్క అపారమైన కరుణ, ఆశీర్వాదాలు నిరంతరం అందరిపై ఉండాలని, ప్రతి ఇల్లు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఆనందాలతో విలసిల్లాలని వాసాల లావణ్య శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.




# కోటగిరి మండల కేంద్రంలో ని నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు.

**కోటగిరి, మే 28, నీలగిరి వార్త ప్రతినిధి.**



కోటగిరి మండల కేంద్రంలోని మిర్జాపూర్ కాలనీలో నందమూరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నందమూరి తారకరామారావు గారి 103 వ జయంతి సందర్భంగా కోటగిరి మండల కేంద్రంలో గల శ్రీ నందమూరి తారక రామారావు గారి కాంస్య విగ్రహానికి బాన్సువాడ నియోజకవర్గం శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సాయి అగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ కాసుల బాలరాజు, పూల మాల వేసి నివాళాలు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, అనంతరం కోటగిరి మండల కేంద్రం మీర్జాపూర్ క్యాంప్ లో జనరల్ ఫంక్షన్ హాల్ స్థలం దాత కీ.శే. శ్రీమతి మిక్కిలినేని నారాయణమ్మ - కీ. శే. శ్రీ మిక్కిలినేని వెంకటరత్నం గారి జ్ఞాపకార్థం నిర్మాణం కొరకు హెచ్ డి ఎఫ నిధులు 1 కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన జనరల్ ఫంక్షన్ హాల్ ను ప్రారంభోత్సవం నిర్వహించారుఈ కార్యక్రమంలో కోటగిరి, పోతంగల్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, నందమూరి తారక రామారావు గారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బోధన్ పట్టణంలో జోహార్ ఎన్టీఆర్ - 103వ జయంతి సందర్భంగా ఘన నివాళులు.

**కోటగిరి, మీ 28, నీలగిరి వార్తా ప్రతినిధి.**

బోధన్ పట్టణంలో తెలుగు యువత ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానటుడు, మహానేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి 103వ జయంతి సందర్భంగా బోధన్ పట్టణంలో పంటకుర్దు గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలు మరియు అభిమానులతో కలిసి స్వీట్లు పంపిణీ చేస్తూ జయంతి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగు సినీ రంగంలో తన అద్భుత నటనతో దేవతా పాత్రలకు ప్రాణం పోసి కోట్లాది తెలుగు ప్రజల అభిమానాన్ని సంపాదించిన ఎన్టీఆర్ గారు నటసార్వభౌముడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. తెలుగు సినిమా ఖ్యాతిని దేశవ్యాప్తంగా విస్తరింపజేసి సినీ రంగానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.అనంతరం రాజకీయ రంగంలో అడుగుపెట్టి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దేశానికి చాటిచెప్పేందుకు తెలుగుదేశం పార్టీని స్థాపించి అతి తక్కువ కాలంలో అధికారంలోకి తీసుకువచ్చిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ గారేనని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం రూ.2 కిలో బియ్యం పథకం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మహిళలకు ఆస్తి హక్కులు కల్పించడం, గ్రామీణాభివృద్ధికి కృషి చేయడం వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలతో ప్రజానాయకుడిగా చరిత్రలో నిలిచారని గుర్తు చేశారు.తెలుగు జాతి ఉన్నంతకాలం ఎన్టీఆర్ గారి సేవలు, ఆశయాలు ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తాయని ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ ఆయనకు వినమ్ర



నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోట గోపాల్ రెడ్డి, పావులూరి వెంకటేశ్వరరావు, బాలగంగాధర్ రావు, బదూరి కృష్ణారెడ్డి, సచిన్ పటేల్, బోధన్ మండల కార్యదర్శి ఈశ్వరరావు, తన్నీరు సుబ్బారావు, పావులూరి సుబ్బారావు, వెంకటేశ్వరరావు, చల్లా శ్రీనివాసరావు, సుధాకర్ మేస్త్రి, అల్లం నేని సాయి, బాబురావు, రామారావు,సుధాకర్ మేస్త్రి, ఎం రామారావు, వి. వెంకటేశ్వరరావు, గోగినేని సుబ్బారావు, విఠల్, బొగుళ్ళ వినోద్, వై. సత్యనారాయణ, మార్ని రాజా, ఎం రవికుమార్ తెలుగుదేశం నాయకులు, మరియు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కామారెడ్డి జిల్లా ఎస్పీ





## యం. రాజేష్ చంద్ర

## ఈద్గా వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ ప్రార్థనలు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా ముస్లిం సోదర సోదరీమణులకు, జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ పవిత్ర పండుగను ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

పండుగ సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈద్గాకు ప్రార్థనల నిమిత్తం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతలు, మరియు పార్కింగ్ వసతులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన వెల్లడించారు.

జిల్లాలోని అన్ని ఈద్గాలు మరియు మసీదులలో బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు అత్యంత ప్రశాంత వాతావరణంలో, విజయవంతంగా ముగిశాయని ఎస్పీ తెలిపారు. పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండి తమ విధులను సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు.జిల్లాలోని ముఖ్య ప్రాంతాలు, ప్రార్థనా స్థలాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, నిరంతర పెట్రోలింగ్ (గస్తీ) కొనసాగించామని ఎస్పీ గారు వివరించారు. ప్రజలు ఒకరికొకరు సహకరించుకుంటూ, సోదరభావంతో శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, జిల్లా ప్రజలకు అభినందనలు తెలిపారు.

# బాన్సువాడ నియోజకవర్గ ముస్లిం ప్రజలకు బక్రీద్ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే.

## శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి

**కోటగిరి, మే 28, నీలగిరి వార్త ప్రతినిధి.**

బాన్సువాడ నియోజకవర్గంలోని మైనార్టీ సోదరులందరికీ, ఈద్ ఉల్-అధా ముబారక్ ( బక్రీద్ పండుగ శుభాకాంక్షలు ) తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు, బక్రీద్ పండగ సందర్భంగా బాన్సువాడ పట్టణ ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలిపిన మనసులో బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సాయి అగర్వాల్ ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ మైనార్టీ సోదరులందరికీ పండగ సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు





# సిపిఐ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయ శిక్షణా తరగతుల సన్నాహక సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ. వెంకటరెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ లోని మున్నూరు కాపు సత్రం లో సిపిఐ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయ శిక్షణా తరగతుల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. జూన్ నెలలో 5,6,7 తేదీలలో వేములవాడ లోని 2 వ బైపాస్ లో గల బిగ్ బాస్ ఫంక్షన్ హాల్ లో జరగనున్నాయని తెలిపారు. ఇట్టి సమావేశం కు ముఖ్య అతిదులుగా రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ. వెంకటరెడ్డి రాష్ట్ర నాయకులు కలవేణి. శంకర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శులు, సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద. సుదర్శన్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల. శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాంద్ర. సధానందం, జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్న. విశ్వనాథం, బోయిని. అశోక్,సిరిసిల్ల జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటి. వేణు, కడారి. రాములు, మీసం. లక్ష్మన్,, పంతం. రవి, మంద. అనిల్, సోమ. నాగరాజు, తదితర సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ఇట్టి రాజకీయ శిక్షణా తరగతులకు ప్రజలు అన్నిరకాల సహాయ సహకారాలు అందించాలని సిపిఐ పార్టీ పిలుపునిచ్చారు.



